


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**పెట్టుబడులు పెట్టేందుకు ఆరియా గ్లోబల్ ఓకే**

మంత్రిని కలిసిన కంపెనీ బృందం

6



అచ్యుతాపురం ఫార్మా కంపెనీ ప్రమాదంపై జిల్లా అధికారులు, మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు

2

## గ్రామసభల మేళా!

- నేడు 13,326 పంచాయతీల్లో సభలు
- దేశంలోనే ఇదొక రికార్డు
- రూ.4.5వేల కోట్లతో పనులకు తీర్మానాలు
- 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన
- పంచాయతీల పునరుజ్జీవానికి బలమైన అడుగులు
- గ్రామాలకు బ్రాండ్ తేవాలన్నదే ప్రభుత్వోద్దేశం
- ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు
- పకడ్బందీగా సోషల్ ఆడిట్ నిర్వహణకు చర్యలు
- పరిశ్రమల్లో కాలుష్యం, రక్షణ చర్యలపై దృష్టి
- నెలాఖరులో విశాఖలో ప్రత్యేక సమావేశం
- మీడియాతో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్

5



మీడియాతో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్





# తప్పుంటే శిక్షిస్తా..!

### ఫార్మా కంపెనీ ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ: చంద్రబాబు

అచ్యుతాపురం సెజ్ ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ వేస్తున్నా. పరిశ్రమలో ఏం జరిగిందో లోపాలపై కమిటీ విచారిస్తుంది. నివేదికమేరకు ఎవరు తప్పుచేసినా వదిలిపెట్టను, శిక్షిస్తాం. మృతుల కుటుంబాలకు రూ.కోటి, తీవ్ర క్షతగాత్రులకు రూ.50లక్షలు, గాయపడినవారికి రూ.25 లక్షలు పరిహారం కంపెనీ నుంచే ఇప్పిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటా. ఇక్కడ నిబంధనల మేరకు ఎస్‌వోపీ అనుసరించలేదు. పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలు చేపట్టలేదు. గత ఐదేళ్లలో విశాఖలో 119 ఘటనల్లో 120మంది మృతిచెందారు. పరిశ్రమల్లో వెంటనే అంతర్గత విచారణ చేపడతాం. రెడ్ కేటగిరీ పరిశ్రమలన్నీ కచ్చితంగా ఎస్‌వోపీ పాటించాలి. పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ కోసం కూడా కమిటీని ఏర్పాటు చేస్తాం. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కానివ్వను.

**ఫార్మా కంపెనీ పరిశీలన అనంతరం మీడియాతో సీఎం చంద్రబాబు**

## పొలిటికల్ పెన్‌కౌంటర్



నేరం చేయాలంటే భయపడేలా పోలీసు వ్యవస్థ పటిష్టం కావాలని సీఎం చంద్రబాబు సూచిస్తే.. ఒక మాజీ ఎమ్మెల్యే తన సొంతింటికి వెళ్లలేని పరిస్థితి బాబు పాలనలో ఉందంటూ మాజీ సీఎం జగన్ ట్వీట్ చేయడం విడ్డూరం. తప్పుచేసినోళ్లు, ప్రజా ద్రోహులు సైతం స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి కల్పించాలంటున్న జగన్‌ది ఏతరహా రాజకీయమో జగనే చెప్పాలి.

దొంగలంత దొరల్లాగ
తిరిగినారు.. ఆనాడు!
ఆ పాలనె కోరుతుండు
జలగన్నే.. ఈనాడు!!

చంద్రబాబు ఏలుబడిలో
ఆ తప్పులు ఉడకవులే!
తాడిపత్రి.. జాపత్రి..
ఏదైనా.. ఒకటేలే!!

నువ్వు నేర్పిన విద్య కదా
పోలీసుకు నేరజాక్ష!
ఆ విషయం విస్మరించి
సర్కారుపై ఏమి కక్ష!!

తప్పుచేయ ఆలోచనె
వచ్చినోడె వణుకుతాడు!
తప్పులుడక బెట్టెటోడ్ని
చంద్రబాబు చెరుగుతాడు!!

-మహాదేవ



మానవత్వం పరిమళించే..
కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన పసివాళ్లను పరామర్శిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

8



## గ్రామ సభలు సక్సెస్ చేయండి

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్

6



## కొత్త పరిశ్రమలకు అనుకూల విధానం

- మంత్రి లోకేష్ వెల్లడి

అమరావతి (చైతన్య రథం): ఏపీలో పెట్టుబడుల కోసం పారిశ్రామిక వేత్తల్ని ఆహ్వానిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. కొత్త పరిశ్రమలకు అనుకూల విధానాల్ని రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారని, 2047 నాటికి స్వర్ణాంధ్ర సాకారం దిశగా అడుగులు వేస్తున్నామని లోకేష్ వ్యాఖ్యానించారు. పెట్టుబడిదారుల పెండింగ్ సమస్యల్ని పరిష్కరిస్తున్నామని లోకేశ్ పేర్కొన్నారు.



## సీ ప్లేన్ విధానం అమలుకు ప్రణాళిక

- రవాణా వ్యవస్థలో ఒక మైలురాయి
- సులభతర ప్రయాణానికి అవకాశం
- 'ఏవియేషన్'లో మార్గదర్శకాలు విడుదల చేసిన కేంద్రమంత్రి

ఢిల్లీ: సీ ప్లేన్ విధానం రవాణా వ్యవస్థలో మైలురాయని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. గురువారం ఢిల్లీ నేషనల్ ఏవియేషన్ అకాడమీలో సీప్లేన్ మార్గదర్శకాలు విడుదల చేశారు. ఈ విధానంతో ప్రయాణం సులభతరమవుతుందని తెలిపారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలతోపాటు పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుందని, నదీ పరివాహక ప్రాంతాలు, తీర ప్రాంతాలను సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు.



6

## ఈ ఏడాది 7 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం

2029 నాటికి ప్రతి పేదవానికి పక్కాఇల్లు
కాలనీల్లో వసతుల కల్పనకు చర్యలు
గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి
ఇబ్రహీంపట్నం లేఅవుట్ పరిశీలన

## పిన్నెల్లి అనుచరులు.. భూమి కబ్జా చేశారు

ప్రశ్నిస్తే.. చంపుతామని బెదిరిస్తున్నారు
ప్రజా వినతులలో బాధితురాలి ఆవేదన
న్యాయం చేయాలంటూ మంత్రికి ఫిర్యాదు
మసీదు ఆస్తులపైనా ఫిర్యాదులు..



7

చైతన్యరథం



# తప్పు జరిగుంటే శిక్ష

- ఫార్మా కంపెనీ ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ
- ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా
- ఐదేళ్లలో 119 ఘటనలు.. 120 మరణాలు
- సేఫ్టీ నిబంధనలు పాటించడంలో విఫలం
- ఇంటర్నల్ సేఫ్టీ ఆడిట్‌పై దృష్టి పెట్టండి
- సేఫ్టీ ఆడిట్ కోసం కమిటీని రూపొందిస్తా
- పరిశ్రమలు రాకుంటే ఉపాధి, సంపద కష్టం
- మృతుల కుటుంబాలు, క్షతగాత్రులకు సీఎం పరామర్శ
- ఎసెన్షియా ఘటనాస్థలిని పరిశీలించిన చంద్రబాబు
- జిల్లా అధికారులు, మంత్రులతో ఉన్నతస్థాయి సమీక్ష

అనకాపల్లి (చైతన్య రథం): అచ్యుతాపురం సెజ్ ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ వేస్తున్నా. పరిశ్రమలో ఏం జరిగిందో లోపాలపై కమిటీ విచారిస్తుంది. నివేదిక మేరకు ఎవరు తప్పుచేసినా వదిలిపెట్టను, కఠినంగా శిక్షిస్తాం. మృతుల కుటుంబాలకు రూ.కోటి, తీవ్ర క్షతగాత్రులకు రూ.50లక్షలు, గాయపడినవారికి రూ.25 లక్షలు పరిహారం కంపెనీనుంచే ఇప్పిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటా. ఇక్కడ నిబంధనల మేరకు ఎస్‌వోపీ అనుసరించలేదు. పూర్తి స్థాయి భద్రతా ప్రమాణాలు చేపట్టలేదు. గత ఐదేళ్లలో విశాఖలో 119 ఘటనల్లో 120మంది మృతిచెందారు. పరిశ్రమల్లో వెంటనే అంతర్గత విచారణ చేపడతాం. రెడ్ కేటగిరీ పరిశ్రమలన్నీ కచ్చితంగా ఎస్‌వోపీ పాటించాలి. పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ కోసం కూడా కమిటీని ఏర్పాటు చేస్తాం. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కానివ్వను' అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

అచ్యుతాపురం సెజ్లో ప్రమాదం చోటుచేసుకున్న ఫార్మా పరిశ్రమను గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. పరిశ్రమలో కలియతిరిగి ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఘటన వివరాలను సీఎంకు కలెక్టర్ విజయకృష్ణన్ వివరించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'ఇదొక బాధాకరమైన సంఘటన. ఒక కంపెనీ సరైన నిర్ణయాలు తీసుకోకపోతే ఏం జరుగుతుందో ఇదొక ఉదాహరణ. ఎసెన్షియా అడ్వాన్స్‌డ్ సైన్సెస్ ఫార్మా కంపెనీ రెడ్ కేటగిరీలో ఉంది. పేలుడు ఘటనలో 17మంది చనిపోవడం,గాయాలతో బాధపడుతున్న క్షతగాత్రులను చూస్తే.. మనసు ఆవేదనతో నిండిపోయింది. ఆస్పత్రులలో చికిత్స పొందుతున్న, మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడాను. సంఘటనలు బాధాకారం. ఒక యువతి 4నెలల గర్భిణి.వారికి బాబు కూడా ఉన్నాడు. పెళ్లి జరిగి రెండేళ్లు కాలేదు, ప్రమాదంలో చనిపోయాడు. ఆ అమ్మాయిని చూస్తే బాధేసింది. వాళ్లందరితో మాట్లాడి భరోసా ఇచ్చామని ప్రకటించారు.

## మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా

మృతుల కుటుంబాలకు రూ.కోటి,తీవ్ర గాయాలకు రూ.50 లక్షలు, స్వల్పంగా గాయపడినవారికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాం. ఎంత ఆర్థికసాయం చేసినా.. కుటుంబాలను తేలేము. అదివారికి జీవితాంతం తీరని లోటు. ఒకపక్క ఇండస్ట్రీస్ రావాలి. మరోపక్క సేఫ్టీకి ప్రాధాన్యతనివ్వాలి. ప్రాపర్ ఎస్వోపీ అనుసరించివుంటే.. ఈ సమస్య వచ్చేది కాదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## ఐదేళ్లలో 119 ఘటనలు.. 120 మరణాలు

అచ్యుతాపురం సెజ్‌లో పూర్తి సెక్యూరిటీ స్టాండర్డ్స్ జరగలేదు. గత ఐదేళ్లలో దగ్గరదగ్గర 119 దుర్ఘటనలు జరిగాయి. 120మంది మృతిచెందారు. ఎల్జీ పాలిమర్స్ ప్రమాదంలో పాయిజనెస్ కెమికల్ కారణమైంది. ఇక్కడ ఎక్స్ ప్లోజివ్ కెమికల్ బిల్డింగ్‌ను లేపేసింది. ఇంతమంది మరణాలకు కారణమైందంటే ఎంత భయానకమైన విస్ఫోటనమో అంతా అంచనా వేయొచ్చని వివరించారు.

## సేఫ్టీ నిబంధనలు పాటించడంలో విఫలం

ఎల్జీ పాలిమర్స్ ఘటన జరిగినప్పుడు ఒక హైపవర్ కమిటీ వేస్తూ నామమాత్రపు ఆదేశాలిచ్చారు. ఎగ్జిక్యూషన్ జీరో. అందువల్ల ఈ పరిస్థితి వచ్చింది. జీవో 156 ఒకటి రిలీజ్ చేశారు. కాకినాడలో ఒక సంఘటన జరిగితే అప్పుడు కూడా జీవో 79 రిలీజ్ చేశారు. కానీ రెగ్యులారిటీ అథారిటీస్ మాత్రం నామమాత్రంగా చర్యలు తీసుకున్నారు తప్ప యాక్షన్ లేదు. దానివల్ల రిపీటెడ్‌గా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఏదేమైనా దీనిపై దర్యాప్తు డీటైల్స్ ఎప్పటికప్పుడు చెప్తాం. కఠిన చర్యలు తీసుకుంటే తప్ప.. పరిస్థితిని చక్కదిద్దలేం. రెడ్ కేటగిరీలో ఉండే పరిశ్రమలన్నీ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నా. సంపద సృష్టికి పరిశ్రమలు ఎంత ముఖ్యమో.. ప్రజల భద్రతా అంతే ముఖ్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఇంటర్నల్ సేఫ్టీ ఆడిట్

పారిశ్రామికవేత్తలకు ఈ సమావేశం ద్వారా పిలుపునిస్తున్నా. పరిశ్రమల్లో భద్రతా చర్యలపై అంతర్గత ఆడిట్ చేయండి. ఈ విషయంలో ప్రభుత్వ వ్యవస్థలకూ గట్టి ఆదేశాలిస్తాను. గతంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను కామన్ ఫ్లాట్‌ఫాంపైకి తెచ్చినట్టు.. మరికొన్ని మార్పులు తెస్తాం. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, లేబర్, బాయిలర్స్, ఫ్యాక్టరీస్, లీగల్ మెట్రాలజీ.. ఈ ఐదు వ్యవస్థలూ కంబైన్డ్‌గా వెళ్లి పరిస్థితిని సమీక్షించేలా ఆదేశాలిస్తాం. పారిశ్రామికవేత్తలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా.. అదే సమయంలో భద్రతా పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

## సేఫ్టీ ఆడిట్ కోసం కమిటీ పెడతాం..

పారిశ్రామికంగా ఎదుగుతున్న విశాఖను ప్రోత్సహిస్తూనే.. భద్రతా సమస్యలు తలెత్తకుండా సేఫ్టీ ఆడిట్ కోసం కమిటీని ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని సీఎం చంద్రబాబు ప్రకటించారు. కమిటీని త్వరలోనే కానిస్టిట్యూట్ చేసి విశాఖపట్నంలో రాబోయే రోజుల్లో ఇండస్ట్రియలైజేషన్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు.

## పరిశ్రమలు రాకుంటే ఉపాధి కష్టం

పరిశ్రమలు రాకుంటే ఉపాధి కల్పించలేం. సంపద సృష్టించలేం. పరిశ్రమలను అడ్డుకుంటే నష్టపోయేది మన పిల్లలే. జీరో పావర్టీ సాధించాలంటే సంపద సృష్టించాలి. ప్రభుత్వం ఆర్థిక ప్రగతి సాధిస్తేనే.. సంక్షేమం సాధ్యమవుతుంది. ప్రజలు మామీద నమ్మకంతోనే ఘన విజయం అందించారు. దాన్ని మేం నిరూపించుకోవాలి.అన్నీ బ్యాలెన్స్ చేయడమే ప్రభుత్వం పని. ఇక్కడ వెదర్ రిపోర్ట్ బట్టి సెన్సార్స్ పెట్టి ఎప్పటికప్పుడు ఫ్యాక్టరీస్ నుంచి ఎంత(గ్యాస్) వదిలి పెడుతున్నారు? ఏ సమయానికి వదులుతున్నారు? అన్నింటిపైనా తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.



## కుట్రలు చేసినా.. ఎక్కువ రోజులు సాగవు!

విస్ఫోటన ఘటన వెనుక కుట్ర ఏమైనా ఉందా? అన్న ప్రశ్నకు ప్రస్తుతం ఎలాంటి సమాధానం చెప్పలేం. రాష్ట్రంలో కొన్ని కుట్రపూరిత ఘటనలు జరుగుతున్నాయి. అలాగే, ఈ ఘటన వెనుక కుట్ర ఉందా? లేదా? అన్నదీ చూడాలి. ఎందుకంటే గుడ్డకాల్చి ముఖాన పారేసి తుడుచుకోమంటున్న రాజకీయాలు చూస్తున్నాం. తరువాత వాళ్లే విమర్శిస్తారు. శాంతి భద్రతల అమలులో తెలుగుదేశం కానీ, ఎన్డీఏ కానీ వెనక్కిపోయే సమస్య ఉండదు. ఎవరైనా కుట్రలు చేసినా అవి ఎక్కువ రోజులు సాగవు. ఏదేమైనా ఇటీవల జరిగే సంఘటనలు, ఒక్కోసారి నాకూ అనుమానం వస్తోంది. అంటే వారసత్వంగా వచ్చిన లెగసీ సమస్యలా? లేకపోతే ఇండస్ట్రీ కానీ ఇటు అడ్మినిస్ట్రేషన్ కానీ లెక్కలేనితనంలోకి వెళ్లిపోయారా? లేకపోతే యాక్సిడెంట్స్ అన్నీ మామూలే అనుకుంటున్నారా? నాకైతే అర్థం కావడంలేదు. దీనికి పరాకాష్ట నిన్న జరిగింది. మేనేజ్‌మెంట్ రాలేకపోయారు ఇక్కడికి. వారికి వివాదాలు ఉండొచ్చు. కానీ ఆయనకు సోషల్ రెస్పాన్స్‌బిలిటీ ఉంది. ముఖ్యమంత్రిగా వెంటనే నిర్ణయం తీసుకోవచ్చు, కానీ రెండూ బ్యాలెన్స్ చేయాలని ఆలోచిస్తున్నా అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## స్పీడ్ ఆఫ్ డూయింగ్ గురించి మాట్లాడుతున్నాం..

అచ్యుతాపురానికి కావాల్సిన ట్రామా సెంటర్, బర్న్ యూనిట్ హాస్పిటల్‌తో పాటు ఫైర్‌స్టేషన్ కూడా రావాల్సి ఉంది. కార్మికులకు ఏదైనా జరిగితే ఫస్ట్‌ఎయిడ్‌వంటి చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇవన్నీ సంబంధిత శాఖలతో ఆలోచించి సంయుక్త నిర్ణయం తీసుకుంటాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చూశాం. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుకుంటున్నాం. గతంలో అమలు చేసిన విధానాలు, మరింత ప్రభావవంతమైన ఆలోచనలను 3 నెలల్లో తీసుకొస్తాం. 95 శాతం ఇండస్ట్రీస్ పెట్టినవారు బాధ్యత తీసుకుంటున్నారు. ఎక్కడో 1 లేదా 2 శాతం బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నారని సీఎం చంద్రబాబు వివరించారు. స్మెల్‌ను గుర్తించే, లీకేజీలను గుర్తించే సెన్సార్స్ వస్తున్నాయి. పరిశ్రమల యాజమాన్యాలు కొత్త టెక్నాలజీలను అందిపుచ్చుకోవాలి. శ్రీసిటీ బెస్ట్ ఇండస్ట్రియల్ జోన్. తప్పు చేసినవారిపై చర్యలు తీసుకుంటూనే.. పెట్టుబడిదారుల నమ్మకం చూరగొంటామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

అచ్యుతాపురం సెజ్ ఘటన

# నేనున్నా.. ప్రభుత్వముంది!



- విశాఖలోని మెడికవర్ ఆస్పత్రిలో క్షతగాత్రులను సీఎం పరామర్శ
- ధైర్యం చెప్పిన చంద్రబాబు
- అన్నీ చూసుకుంటామని హామీ
- మెరుగైన చికిత్సకు ప్రత్యేక ఆదేశాలు
- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం
- తీవ్ర క్షతగాత్రులకు రూ.50 లక్షలు
- స్వల్ప గాయాలైతే రూ.25 లక్షలు

బుధవారం ఫార్మాసిటీలో జరిగింది దురదృష్టకరమైన సంఘటన. తీవ్రంగా ఖండిస్తున్నా, బాధపడుతున్నా. మనసును కలచివేసింది. ఈ ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. గడిచిన ప్రభుత్వం వ్యవస్థలను సర్వనాశనం చేశారు. అవన్నీ బాగుచేసే కార్యక్రమంలో ఇలాంటి సంఘటన జరగడం బాధేస్తోంది. ఈ సంఘటన వల్ల 17మంది చనిపోయారు. 36మంది గాయపడ్డారు. వీరిలో 10మంది తీవ్రంగా గాయపడ్డారు. 26మందికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులనుంచి తెలుసుకున్నాను. ప్రమాదంలో గాయపడిన అందరినీ కలిసి వారితో మాట్లాడాను. ధైర్యంగా ఉండాలని బాధితులకు భరోసా ఇచ్చాం. ప్రభుత్వం అన్నీ చూసుకుంటుందని చెప్పాను. క్షతగాత్రులలో ఒకరికి 57 శాతం గాయాలయ్యాయి. అతనితోనూ మాట్లాడాను. మరొకరికి 24 శాతం, ఇంకొకరికి 12 శాతం, మరొకరికి 10 శాతం కాలిన గాయాలయ్యాయి. ఒకరైతే ప్రమాదం షాక్‌నుంచి ఇప్పుడిప్పుడే రికవరీ అవుతున్నారు. చికిత్స విషయంలో రాజీ పడొద్దని డాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం. అన్నివిధాల మానిటరింగ్ చేస్తున్నాం. మృతుల కుటుంబాలు ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఇస్తున్నాం. తీవ్రంగా గాయపడినవారికి రూ.50 లక్షలు, స్వల్పగాయాలైన వారికి రూ.25 లక్షలు ఇస్తున్నాం. ఎవరికీ ఏ ఇబ్బంది లేకుండా బాధ్యత తీసుకుంటాం. విశాఖపట్నం నా మనస్సుకు దగ్గరైన సిటీ. హుదూద్ సమయంలో మేం ఏవిధంగా చేశామో అందరూ చూశారు. ఇలాంటి సిటీ విషయంలో సేఫ్టీ మెజర్స్ అంతా ప్రక్షాళన చేయాలి. భవిష్యత్‌లో ఎలాంటి సంఘటన జరగకూడదని ఆలోచించే సమయంలో ఒక దురదృష్టకరమైన సంఘటన, బాధాకరమైన సంఘటన జరిగింది. ఇదే చివరిది కావాలని కోరుకుంటున్నా. బాధితులను చూశాక, వారి ధైర్యం చూశాక వెంటనే కోలుకుంటారనే ఆశాభావం నాకు కలిగింది. మీడియా కూడా ఇలాంటి సంఘటనలు సంభవించినపుడు ప్రజలకు, కుటుంబసభ్యులకు అండగా ఉన్నామనే ధైర్యం కలిగించాలి. కంపెనీ యాజమాన్యంలో ఏమైనా అవకతవకలు జరిగివుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.










విశాఖలోని మెడికవర్ ఆసుపత్రిలో అచ్యుతాపురం ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులను పరామర్శించిన సీఎం చంద్రబాబు నాయుడు. బాధిత కుటుంబాలతో మాట్లాడి ధైర్యం చెబుతున్న సీఎం దృశ్యాలు









# అదీ.. చంద్రబాబంటే!

ప్రమాదాలు చెప్పిరావు. కానీ వెంటనే వాటిమీద డిజాస్టర్ రికవరీ చర్యలు చేపట్టడంలో యావత్ యంత్రాగాన్ని పరుగులు పెట్టిస్తారు ముఖ్యమంత్రి చంద్రబాబు. పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించడమే కాదు, నేరుగా సంఘటనా ప్రాంతానికి వెళ్తారు. కాబట్టే వెంటవెంటనే సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన మొదలై ప్రాణాలు నిలబెట్టడం నుంచి సరైన వైద్యం అందడం వరకు అప్రమత్తంగా వ్యవహరిస్తుంది యావత్ యంత్రాంగం. తుఫానైనా.. మానవ తప్పిద ప్రమాదమైనా.. ఏమాత్రం అలక్ష్యం చెయ్యని మానవత్వ మనస్తత్వం చంద్రబాబుది. దశాబ్దాలుగా అదే అలవాటు. అయన ఏ విషయంలోనూ అశ్రద్ధ చేయడు కాబట్టే.. పార్టీలు, సంఘాలు ఎవరు అక్కడికి వచ్చినా.. అడ్డుకోరు. అంతకుమించి గౌరవిస్తారు. ఎవరూ అడగక ముందే ఆయన నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తారు. నేరుగా వాస్తవాలు తెలుసుకొని, బాధితుల మాటలువిని, ధైర్యమై నిలబడతారు. గురువారం జరిగిందదే. అచ్యుతాపురం సెజ్లో ప్రమాదం చోటుచేసుకున్న ఫార్మా పరిశ్రమను గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. పరిశ్రమలో కలియతిరిగి ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఘటన వివరాలను సీఎంకు కలెక్టర్ విజయకృష్ణన్ వివరించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమీక్ష అనంతరం మీడియాకు.. ప్రభుత్వపర నిర్ణయాలను ప్రకటించారు చంద్రబాబు. ఫార్మా కంపెనీ ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ వేస్తున్నామని, తప్పు జరిగివుంటే బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా, క్షతగ్రాతులకూ పరిహారాన్ని ప్రకటించారు. సేఫ్టీ నిబంధనలు పాటించడంలో విఫలమైన కారణంగానే ప్రమాదం చోటుచేసుకుందని చెప్తూనే.. ఇంటర్నల్ సేఫ్టీ ఆడిట్‌పై పరిశ్రమల యజమానులు తప్పక దృష్టిపెట్టాలని సూచించారు. విస్ఫోటన ఘటనా ప్రాంతాన్ని మంత్రులు, అధికారులతో కలిసి అణువణువూ పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.





## వెండితెర ఆణిముత్యం చిరంజీవి

**- సీఎం చంద్రబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు**



అమరావతి(చైతన్యరథం): టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఏపీ సీఎం చంద్ర బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. "పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవికి నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు"అంటూ చంద్రబాబు ట్వీట్‌చేశారు. స్వయం కృషితో సినీ రంగంలో ఎన్నో విజయాలు అందుకుని, ఎన్నో అద్భుతమైన పాత్రలు పోషించిన ఆయన వెండి తెర ఆణిముత్యం అని కొనియాడారు. "తరాలు మారినా చెక్కుచెదరని ప్రేక్షకాభిమానం ఆయన సొంతం. చిరంజీవి స్థాపించిన బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ ఆయన లోని మానవత్వానికి నిదర్శనం. ఆయన మరెన్నో విజ యాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. పేరు సార్థకం చేసుకునేలా ఆయన చిరంజీవిగా ఉండా లని, ఆయనకు భగవంతుడు సంపూర్ణ ఆయురారో గ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అంటూ చంద్రబాబు తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## నేడు ఎన్టీఆర్ భవన్‌లో ప్రజా వేదిక కార్యక్రమం రద్దు

అమరావతి(చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరగాల్సిన ప్రజా వేదిక కార్యక్రమం రద్దయింది. ప్రజావేదిక కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సమస్యలపై వస్తున్న ప్రజల నుంచి టీడీపీ కేంద్ర కార్యాయంలో ప్రతిరోజూ మంత్రులు, పార్టీ నాయకులు అందుబాటులో ఉండి వినతి పత్రాలు స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. అయితే శు క్రవారం (23వ తేదీ) రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు జరగనున్న నేపథ్యంలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరగాల్సిన ప్రజావేదిక కార్యక్రమం రద్దుచేశారు. తెలు గుదేశం పార్టీ శ్రేణులు, ప్రజలు ఈ విషయాన్ని గమ నించాలని ఎమ్మెల్సీ,కేంద్రకార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామ సభలు విజయవంతం చేయండి

**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 23వ తేదీన జరిగే గ్రామ సభల్లో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర



అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్ పిలుపు ఇచ్చారు. పంచాయతీల్లో గ్రామ సభలను నిర్వహించడం ద్వారా ప్రజలకు పలు అంశాలపై ప్రభుత్వం అవగాహన కల్పించనుందన్నారు. గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలి పార్టీ నేతలకు సూచించారు. గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామ సభల్లో చేసిన తీర్మానాల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలతో పాటు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకొచ్చిన 'ఆరియా గ్లోబల్'

- బయో సింథటిక్ ఉడ్, హైడ్రో ఫోయిల్ బోట్ల తయారీ కంపెనీల ఏర్పాటుకు సంసిద్ధత
- రూ. 300 కోట్లు పెట్టుబడి పెడతామని వెల్లడి
- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో కంపెనీ ప్రతినిధులు భేటీ
- ముఖ్యమంత్రితో చర్చించి అన్నివిధాలా సహకరిస్తామన్న మంత్రి



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో బయో సింథటిక్ ఉడ్ తయారీ యూనిట్, హైడ్రో ఫోయిల్ బోట్లు తయారుచేసే కంపెనీలు ఏర్పాటు చేసేందుకు ఆరియా గ్లోబల్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంపత్ కుమార్ గురువారం రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కలిశారు. సహజసిద్ధమైన చెక్కకు ఏ మాత్రం తీసిపోని విధంగా ప్లాస్టిక్ వ్యర్థాల నుండి తయారు చేసే బయో సింథటిక్ ఉడ్‌ను తాము చేయారు చేస్తున్నామని మంత్రికి వివరించారు. ఇది ప్రాక్టికల్‌గా అనేక బోట్ల విజయవంతమయిందని మంత్రికి తెలిపారు. ఈ బయో సింథటిక్ ఉడ్ వల్ల పర్యా వరణానికి ఎలాంటి హాని ఉండదని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ఈ బయోసింథటిక్ వినియోగం వల్ల అడవుల సంరక్షణతో పాటు, నిర్వహణ ఖర్చు కూడా తగ్గించేందుకు అవకాశాలు ఉన్నాయని వివ రించారు. అదేవిధంగా అధునాతన టెక్నాలజీతో హైడ్రో ఫోయిల్ బోట్లు తాము తయారు చేస్తున్నా మని మంత్రికి తెలిపారు. ఈ బోట్లను ఇండియన్ నేవీకి త్వరలో సరఫరా చేయడానికి ఇప్పటికే చర్చ లు పూర్తయ్యాయని, తుది నిర్ణయం నేవీ ఉన్నతాధి కారుల పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. ఈ బోట్లు తయారు చేసే కంపెనీని ఏపీలో నెలకొల్పి, ఇక్కడి నుండే బోట్లు తయారు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ బోట్లు సాధారణ బోట్ల కంటే వేగంగా, సురక్షితంగా ఉంటాయని పేర్కొ న్నారు. ఇవి కోస్టల్ పెట్రోలింగ్‌కు చాలా ఉపయోగ కరమని వివరించారు. అందుకే ఇండియన్ నేవీ వీటిని తీసుకోవాలని చూస్తోందని తెలిపారు. ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తే రాష్ట్రంలో బయో సింథటిక్ ఉడ్ తయారీ, బోట్ల తయారీ కంపెనీలను రూ.300కోట్ల పెట్టుబడితో పెట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి జనార్దన్ రెడ్డికి సంపత్ కుమార్ నివేదిక సమర్పించారు. దీనిపై మంత్రి జనార్ధన్ రెడ్డి స్పందిస్తూ...ఈ విషయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళతామని తెలిపారు. ఉన్నతాధికారులతో మాట్లాడి కంపెనీలు పెట్టేందుకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. మంత్రి స్పందన పట్ల సంపత్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.

# ఈ ఏడాది 7 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం

- 2029 నాటికి ఇళ్లు లేని ప్రతి పేదవానికి పక్కాగృహం
- కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు
- గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి
- ఇబ్రహీంపట్నం, మైలవరంలో లేఅవుట్‌ల పరిశీలన



ఇబ్రహీంపట్నం(చైతన్యరథం): ఈ ఏడాది 7 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకు న్నట్టు సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గాజుల పేట లేఅవుట్, ఈలప్రోలు వద్ద నిర్మిస్తున్న పక్కాగృహాల లేఅవుట్, జి.కొండూరు లేఅవు ట్, మైలవరం మండలం పురాగుట్ట లేఅవుట్‌లను గురువారం ఎమ్మెల్యే వసంత కృష్ణప్ర సాద్, గృహ నిర్మాణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్‌లతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ రానున్న 100 రోజుల్లో 1.55 లక్షల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని, 2029 నాటికి ఇళ్లు లేని ప్రతి పేదవానికి పక్కాగృహం నిర్మించి ఇస్తామని తెలిపారు. కాలనీలలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో గత ప్రభుత్వం బాధ్యతా రాహిత్యం కారణంగా సుమారు రూ.4,500 కోట్ల నిధులు ఇతర అవసరాలకు వినియోగించడం జరిగిందన్నారు. 2016 నుంచి ఇప్పటివరకు పేదలకు 21 లక్షల గృహాలను మంజూరు చేస్తే గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో కేవలం 6.8 లక్షల ఇళ్లను మాత్రమే పూర్తి చేసుకోవడం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు గృహ నిర్మాణాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాలనీల ద్వారా నిర్మిస్తున్న గృహాలను 2025 నాటికి పూర్తి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు.

### 11 లక్షల పేదలకు ఇళ్ల నిర్మాణం

పట్టాణ ప్రాంతాలలో అమృత్ నిధులు, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ జల జీవన్ మిషన్ నిధుల ద్వారా మౌలిక వసతులను కల్పించనున్నట్టు తెలిపారు. ఇళ్లులేని అర్హులైన సుమారు 11 లక్షల మంది పేదలకు ఇళ్లను నిర్మించేందుకు కృషి చేస్తున్నామ న్నారు. ప్రస్తుతం పేదలకు మంజూరు చేసిన గృహాలను రానున్న మార్చి నాటికి పూర్తి చేయకపోతే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశం ఉండదని దీనిని దృష్టిలో పెట్టుకుని ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టేందుకు లబ్ధిదారులు ముందుకు రావాలని కోరా రు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రతి కాలనీని క్షేత్రస్థాయిలో సందర్శించి గృహ నిర్మాణాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాపీ మేస్త్రీలు మాటలు విని అనవసరపు ఖర్చులను తగ్గించుకుని ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇళ్ల మంజూరులో అర్హత లేని వారికి ఇళ్లు మంజూరు చేసినట్లు ఫిర్యాదులు వస్తున్నాయని వాటిపై పూర్తి విచారణ చేసి అనర్హులుగా గుర్తిస్తే రద్దు చేస్తామని తెలిపారు. ఇబ్రహీంపట్నం, ఈలప్రోలు కాలనీలలో ఇళ్ల నిర్మాణంలో బేస్‌మెం ట్‌ను నింపుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే సహకారంతో వీటీపీఎస్ ఫ్లైయాష్‌ను లబ్ధి దారులకు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలనీలలో రోడ్ల పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తామని తెలిపారు.

### గృహ నిర్మాణాల పూర్తికి చర్యలు

మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం గాజులపే టలో 33 ఎకరాలలో 1406 గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈలప్రో లు సమీపంలో 12.97 ఎకరాలలో 709 గృహాలు, జి.కొండూరు సమీపంలో 12.42 ఎకరాలలో 360 గృహాలు, మైలవరం సమీపంలోని పురాగుట్ట వద్ద 33.85 ఎకరాలలో 1147 గృహాలను మంజూరు చేయడం జరిగిందని వివరించారు. మంజూరైన గృహాలలో ఒక వంతు మాత్రమే పూర్తయ్యాయని మిగిలిన గృహాల నిర్మాణం చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కాలనీలలో మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కాలనీ గృహ నిర్మాణ పరిశీలనలో మంత్రి వెంట గృహ నిర్మాణ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అజయ్ జైన్, చీఫ్ ఇంజనీర్ జి.వి.ప్రసాద్, జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రజినీకుమారి, డీఈ శ్రీనివాసరావు, ఏఈ సిహెచ్.నాగరాజు, కొండపల్లి మున్సిపల్ కమిషనర్ రమ్యకీర్తన, ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, స్థానిక నాయకులు జంపాల సీతారామయ్య, రామినేని రాజా, చెన్నుబోయిన చిట్టిబాబు, సిహెచ్.శ్రీనివాసరావు, డి.విజయలక్ష్మి, అక్కల గాంధీ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పిన్నెల్లి అనుచరులు భూమి కబ్జా చేశారు

- ప్రశ్నిస్తే చంపుతామని బెదిరిస్తున్నారు...
- ప్రజావినతుల దినంలో బాధితురాలి ఆవేదన
- న్యాయం చేయాలని మంత్రి సవితకు ఫిర్యాదు

మంగళగిరి(చైతన్యరథం): మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరులు తన భూమిని కబ్జా చేసి ప్రశ్నిస్తే చంపుతామని బెదిరిస్తున్నారని బాధితురాలు వాపోయింది. గురువారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతుల కార్యక్రమంలో బీసీ సంక్షేమ, చేనేత,జౌళిశాఖ మంత్రి సవిత, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన సంకుల వెంకటరావమ్మ సమస్యను వివరిస్తూ ఆవేదన వ్యక్తంచేసింది. తనకుప్రభుత్వం ఇచ్చిన భూమి రికార్డులు తారుమారు చేసి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అనుచరులు వైసీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎందూరి కృష్ణారెడ్డి, పల్లపాటి గురుబ్రహ్మంలు కొట్టేశారని వాపోయింది. దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుమారుడి పేరు మీద వారసత్వ భూమిగా ఎక్కించారని వారిని ప్రశ్నిస్తే చంపుతామని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేసింది. తహసీల్దారు కార్యాలయానికి వెళ్లి అడిగినా అక్కడ పట్టించుకోలేదని తన భూమిని విడిపించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసింది.



## విద్యాదీవెన జమ కాలేదు

గతంలో జరిగిన వెరిఫికేషన్‌కు సంబంధించిన విద్యాదీవెన డబ్బులురాని వారు దాదాపు 1100 మంది ఉన్నారని బాధితులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సుమారు రూ.93కోట్లు పెండింగ్ ఉందని, సగం మందికి రూ.5లక్షలు, మిగిలిన 550 మందికి రూ.10 లక్షలు ఇవ్వాల్సి ఉండగా సుమారు పది మంది కోర్టుకు వెళ్లి డబ్బు తెచ్చుకున్నారని తెలిపారు. మిగతా కేసులు కోర్టులో నడుస్తున్నాయని న్యాయం చేయాలని విన్నవించారు. మంత్రి అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారు.

## మసీదు ఆస్తులు కొట్టేస్తున్నారు

గుంటూరు లాలాపేట పెద్దమసీదుకు కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని వాటిని ఆ మసీద్ ముతవల్లి ఖలీంబేగ్ కొట్టేస్తున్నారని, ఇప్పటికే రెడ్డిపాలెంలో ఉన్న 187 ఎకరాల్లో 12 ఎకరాలను కబ్జా చేశారని కరీమ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. అక్కడ ఒక్క ఎకరం విలువ దాదాపు రూ.10 కోట్లు ఉందని, ఇంత ఆస్తులు ఉన్నా మసీదు హక్కుదారులు కూలి పనులకు పోవాల్సి వస్తుందని తెలిపారు. ముతవల్లి ఖలీంబేగ్ ఒక్కడే మసీద్ ఆస్తులను దిగమింగుతూ మసీదు అభివృద్ధిని పట్టించుకోవడం లేదని, గత సంవత్సరం నుంచి కరెంట్ బిల్లు కూడా కట్టలేదని తెలిపారు. అతనిపై ఎన్నో ఫిర్యాదులు చేసినా వక్ఫ్ బోర్డు వాళ్లు పట్టించుకోవడంలేదని ముతవల్లి పదవి నుంచి ఖలీంబేగ్‌ను తొలగించాలని ఫిర్యాదు చేశాడు.

డైరెక్ట్ సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్ ఆఫీస్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న భూమిడి సూర్యకాంతి సమస్యను వివరిస్తూ విధినిర్వహణలో 2013 నుంచి నిబద్ధతతో పనిచేసినందుకు తనకు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా ప్రమోషన్ ఇచ్చారని..అయితే చేయని తప్పుకు షోకాజ్ నోటీసులు ఇచ్చి రిలీవ్ చేయకుండా ఆఫీస్ డైరెక్టర్ బి.లత్కర్ ఇబ్బందులు పెడుతున్నాడని వాపోయింది. ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగ నివ్వకుండా చేస్తానని బెదిరిస్తున్నాడని కన్నీరుమున్నీరైంది.

## బంటుమిల్లి సబ్‌రిజిస్ట్రార్ అక్రమాలు

బంటుమిల్లి సబ్ రిజిస్ట్రార్ కె.శ్రీనివాసరావు ల్యాండ్ మాఫియా, కబ్జాదారులతో చేతులు కలిపి డబ్బులు తీసుకుంటూ ఫేక్ డాక్యుమెంట్లు సృష్టిస్తున్నారని, గతంలో గుడి వాడ సబ్ రిజిస్ట్రార్‌గా చేసినప్పుడు ఒక రిటైర్డ్ జడ్జి ఆస్తికి భూ కబ్జాదారులతో కలిసి అక్ర మాలకు పాల్పడ్డారని నేడు తమ ఆస్తులను కొట్టేయ డానికి ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించేందుకు యత్నిస్తున్నాడని కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గం బంటుమిల్లికి చెందిన ఏలూరు రంగబాబు, పవన్‌కుమార్, శేష బాబులు మంత్రికి ఫిర్యాదు చేశారు. తమ దగ్గర ఉన్న ఒరిజినల్ పాసు పుస్తకాలు చూపించినా సబ్ రిజిస్ట్రార్ బుద్ధి మారకుండా కబ్జాదారుల దగ్గర రూ.30 లక్షలు లంచం తీసుకుని తప్పుడు పత్రాలు సృష్టించేందుకు యత్నిస్తున్నాడని తెలిపారు.

## ఉద్యోగాల్లోకి తీసుకోకుండా బెదిరిస్తున్నారని ఆవేదన

ఏపీశాట్ ఆర్‌డీ సంస్థలో గత 10 సంవత్సరాలుగా డీఆర్‌పీలుగా విధులు నిర్వహిస్తున్న సమయంలో కొందరు అధికారుల పక్షపాత ధోరణితో తమను తాత్కాలికంగా ఉద్యోగాల నుంచి తొలగించారని పలువురు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై పోరాటం చేసి హైకోర్టుకు వెళ్లగా మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని చెప్పిందని, అయితే డైరెక్టర్ ఎమ్.జగదీష్ ఉద్యోగాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని వాపోయారు. తాము ఆఫీసుకు వెళితే జగదీష్ వాళ్ల బావ ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ తో చెప్పి చర్యలు తీసుకొంటామని బెదిరిస్తున్నారని వాపోయారు.

## పింఛన్ తొలగించి అక్క ఆత్మహత్యకు కారణమయ్యారు

తాను టీడీపీలో పనిచేస్తున్నానని, తన అక్కకు దివ్యాంగురాలి పింఛన్ రాకుండా 2019లో వైసీపీ నేతలు కట్ చేయించడంతో మనస్తాపానికి గురై తన అక్క ఆత్మహత్య చేసుకుందని అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం నక్కనదొడ్డి గ్రామానికి చెందిన శంకర్‌నాయక్ వాపోయాడు. ఆ పింఛన్‌పైనే తన తల్లి ఆధారపడి జీవించేదని.. తాము పనుల కోసం వలసలు పోవడం వల్ల తల్లిని దగ్గర ఉండి చూసుకోలేని పరిస్థితి ఉందని, దయచేసి తన తల్లికి పింఛన్ మంజూరు చేయాలని కోరాడు. తమ భూమిని అక్రమంగా 22ఏలో నమోదు చేశారని.. దాంతో ప్రభుత్వం నుంచి తమ భూములకు రావాల్సిన బెనిఫిట్స్ అందడం లేదని.. అక్రమ నమోదును తొలగించి రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామానికి చెందిన దేవరపు రఘు వేడుకున్నాడు.

## స్థలం తీసుకుని పరిహారం ఇవ్వలేదు

కనదుర్గమ్మ వారధి నిర్మాణం అని చెప్పి తన తండ్రి తనకు ఇచ్చిన స్థలాన్ని ప్రభుత్వం తీసుకుని ఎటువంటి పరిహారం ఇవ్వలేదని, స్థలాలు కోల్పోయిన బాధితులకు డబ్బులు, స్థలాలను పరిహారంగా ఇచ్చినా తనకు మాత్రం ఏ పరిహారం ఇవ్వకుండా అన్యాయం చేశారని విజయవాడకు చెందిన ఝాన్సీరాణి(76) అనే వృద్ధురాలు వాపోయారు. తన భర్త చనిపోయాడని.. వృద్ధాప్యం కారణంగా ఏ పనిచేసుకోలేనని ఉన్న స్థలాన్ని కూడా ప్రభుత్వం లాక్కొని అన్యాయం చేసిందని ఫిర్యాదు చేసింది. తన తల్లి వీలునామా ద్వారా తనకు సంక్రమించిన 1.25 ఎకరాలను తన సోదరుడు గుడపర్తి అప్పలనాయుడు అధికారులతో కుమ్మక్కై రెవెన్యూ రికార్డుల్లో తన పేరును తొలగించారని, వారిపై చర్యలు తీసుకుని తన పేరును రెవెన్యూ రికార్డుల్లో యథావిధిగా ఉంచాలని తూర్పుగోదావరి జిల్లా తుని మండలం డి.పోలవరం గ్రామానికి చెందిన లగుడు రమణమ్మ విజ్ఞప్తి చేశారు.

## టీడీపీ కార్యకర్తనని స్థలాన్ని అగ్రిమెంట్ చేయలేదు

పట్టుగూళ్లు కొని రీలింగ్ చేయుటకు సరిపడు స్థలం లేక స్థలం కోసం అధికా రులకు విన్నవించుకోగా సెలక్షన్ కమిటీ మెంబర్స్ ద్వారా రెండేళ్ల క్రితం మదనపల్లిలోని సిల్క్ రీలింగ్ కాలనీలో డీబీపీ సిస్టమ్ ద్వారా 11 మందికి స్థలం మంజూరుకు సిఫారసు చేశారు. అది పెండింగ్‌లో ఉండగా ఇటీవల రిటైర్డ్ అయిన డీఎస్‌ఓ రాజశేఖర్ రెడ్డి వైసీపీ వారికి మాత్రమే స్థలాలు అగ్రిమెంట్ చేసి తాను డబ్బులు ఇవ్వని కారణంగా టీడీపీ వ్యక్తి అన్న సాకుతో తనకు స్థలాన్ని అగ్రిమెంట్ చేయలేదని, దీనిపై సెరికల్చర్ డీడీ గుంటూ రులో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితుడు వాపోయాడు. ప్రకాశం జిల్లా దర్శి మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన ఏడుకొండలు సమస్యను వివరిస్తూ 2018లో గ్రామంలోని బీసీ కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టామని వాటికి సంబంధించిన బిల్లులు ఇంకా రాలేదని బిల్లులు ఇప్పించాలని కోరాడు.

## జీవో 85తో ప్రభుత్వ డాక్టర్లకు అన్యాయం

రూరల్ ప్రాంతాల్లో పనిచేస్తున్న డాక్టర్లకు గతంలో పీజీ కోర్సుల్లో చేరే వారికి 30 శాతం రిజర్వేషన్ కల్పించేవారని, దాన్ని నేడు జీవో నెంబర్ 85ను తీసుకొచ్చి 15 శాతానికి తగ్గించి కాలేజీలను కూడా కుదించారని దాంతో ప్రభుత్వ డాక్టర్లకు అన్యాయం జరుగు తుందని పలువురు డాక్టర్లు మంత్రికి వివరించారు. కాంట్రాక్ట్ పద్ధతిలో ప్రైవేట్ డాక్టర్లను ప్రోత్సహిస్తూ వారికి రూ.3 లక్షల వరకు జీతాలు చెల్లిస్తున్నారని.. తమకు అంత జీతాలు ఇవ్వకపోయినా పీజీ పూర్తిచేయడానికి గతంలో ఇచ్చిన రిజర్వేషన్‌ను కొనసాగించి దానికి తగిన వేతనం ఇచ్చేలా చూడాలని కోరారు.







# సీఎం చంద్రబాబు కోసం శ్రీవారిని ప్రార్థించా

### - ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

తిరుమల(చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధి కోసం తపన పడే సీఎం చంద్రబాబు కోసం తిరుమల స్వామి వారిని ప్రార్థించానని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. తిరుమల శ్రీవారిని గురువారం ఎంపీ అప్పలనాయుడు దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన మాట్లాడుతూ ఐదు కోట్ల ప్రజల నమ్మకంతో ముఖ్యమంత్రి అయిన సీఎం చంద్రబాబుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీవారిని ప్రార్థించానని తెలిపారు. తన దగ్గరకు వచ్చే కార్యకర్తలు పుష్ప గుచ్చాలు, శాలువాలు, పళ్లు,ఫలాలు తేవద్దని చెప్పానని, వాటికోసం వినియోగించే మొత్తాన్ని అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం సీఎం ఫండ్‌కు విరాళంగా ఇవ్వాలని చెప్పానన్నారు. సీఎం ఫండ్ కు ఫోన్ పే చేసి ఆ వివరాలు తనకు పంపిస్తే సంతోషిస్తానన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రారంభించిన అన్నదానం కార్యక్రమాన్ని నేటికీ చంద్రబాబు కొనసాగిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నపూర్ణగా విలసిల్లేలా ప్రతి ఒకరు కృషి చేయాలన్నారు.











అనకాపల్లి జిల్లా కైలాసపట్నంలో ఇటీవల కలుషిత ఆహారం తిని నలుగురు విద్యార్థులు మృతిచెందిన ఘటన తెలిసిందే. ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. గురువారం అచ్యుతాపురం సెజ్ ప్రమాద ఘటనలో క్షతగాత్రుల పరామర్శకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు.

ప్రతి చిన్నారి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు. అలాగే, చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, ప్రమాదం నుంచి కోలుకుంటున్న తీరుపై వైద్యులను ఆరా తీసిన ముఖ్యమంత్రి.. చిన్నారులు, ఆయా కుటుంబాలకు ధైర్యం చెప్పారు. చిన్నారులకు చికిత్స అందుతున్న తీరుపై వైద్యమంత్రి సత్యకుమార్ యాదవ్, విద్యామంత్రి నారా లోకేష్, హోంమంత్రి వంగలపూడి అనితలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.









# మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం చేయూత

- పెద్దదిక్కును కోల్పోయిన 8 కుటుంబాలకు పరిహారం
- రెండేళ్లుగా తిరిగినా పట్టించుకోని గత ప్రభుత్వం
- కూటమి వచ్చిన రెండు నెలల్లోనే పరిష్కారం
- సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు చెబుతున్న మత్స్యకారులు

మచిలీపట్నం(చైతన్యరథం): మత్స్యకారులకు సముద్రంలో చేపల వేటే జీవనాధారం. వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు పెద్ద దిక్కును కోల్పోయి సాయమందక రెండేళ్లుగా కుటుంబపోషణ భారమై దుర్భర జీవితం గడుపుతున్న మత్స్యకార కుటుంబాలను కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం ఆదుకుంది. కృష్ణా జిల్లా మత్స్యశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడంతో జిల్లాలోని 8 మత్స్యకార కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసింది. మొత్తం రూ.40 లక్షలు ఈ నెలలోనే వారి బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది. దీంతో పెద్ద దిక్కును కోల్పోయి ఏంచేయాలో తెలియ ని పరిస్థితిలో ఉన్న ఆ కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ఆదుకున్న ప్రభుత్వా నికి కృతజ్ఞతలు చెబుతున్నారు.



### ఆదుకున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు

నా భర్త బలగం లక్ష్మీనారాయణ(40) 2022 జూలై 23న చేపల వేటకు వెళ్లి వలల్లో చిక్కుకుని మరణించాడు. నాకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక అబ్బాయి. ఎక్స్‌గ్రేషియా కోసం దరఖాస్తు చేసుకుని రెండేళ్లుగా అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. కొత్త ప్రభుత్వం ఆగస్టు 7న ఖాతాలో రూ.5 లక్షలు జమచేసింది. ఈ డబ్బుతో అమ్మాయి పెళ్లి చేద్దామనుకుంటున్నా. ఆర్థికసాయం మంజూరు చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు.

**- బలగం ఈశ్వరమ్మ, గిలకలదిండి, మచిలీపట్నం**

### త్వరగా సాయమందించిన ప్రభుత్వానికి వందనాలు



నా కొడుకు శ్యామ్ సుందరరాజు చేపల వేటకు వెళ్లి మమ్మల్ని పోషించేవాడు. ఈ క్రమంలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించాడు. ప్రభుత్వానికి అర్జీ పెట్టుకోగా నష్టపరిహారంగా రూ.5 లక్షలు మా అకౌంట్లో వేసి ఆదుకున్నారు. ఈ డబ్బుతో మన వరాళ్లకు పెళ్లిళ్లు చేస్తాం. ఇంత త్వరగా ఆదుకున్నందుకు ప్రభుత్వానికి నా వందనాలు.

**- కుచ్చర్లపాటి నాగమల్లేశ్వరి, సొర్లగొంది, నాగాయలంక**

### రూ.5 లక్షలు ఖాతాలో జమయ్యాయి



నా భర్త పేరు నాగేంద్రం. మాకు ఇద్దరు ఆడపిల్లలు. చేపల వేటకు వెళ్లిన భర్త 2023 సెప్టెంబరు 29న అనుకోకుండా ప్రమాదంతో మరణించాడు. ఆర్థిక సమస్యల వల్ల సాయం కోసం ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నా. ఈ నెలలో రూ.5 లక్షలు ఖాతాలో జమయ్యాయి. ఈ డబ్బే మాకు జీవనాధారం. సహాయం చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

**- నాయుడు లక్ష్మీనాగేశ్వరమ్మ, నాలి గ్రామం, నాగాయలంక**

### ఈ డబ్బే మాకు జీవనాధారం



నా కొడుకు వెంకటేశ్వరరావు వారంరోజులు సముద్రంలోకి చేపలవేటకు వెళ్లి చేపలు పట్టి తెచ్చేవాడు. అదే మాకు జీవనాధారం. ఇలా చేపల వేటకు వెళ్లి వస్తుండగా ఒకరోజు ప్రమాదవశాత్తు పడవలో నుంచి కాలుజారి పడిపోయి మరణించాడు. దీంతో కుటుంబపోషణకు చాలా ఇబ్బందులు ఏర్పడ్డాయి. నష్టపరిహారం కోసం దరఖాస్తు చేసు కోగా ప్రభుత్వం వారు రూ.5 లక్షలు ఇచ్చింది. ఆనందంగా ఉంది.

**- కోలాటి నాగముని, సొర్లగొంది, నాగాయలంక**

### కూటమి ప్రభుత్వం ఆదుకుంది



నా భర్త పేరు వెంకటేశ్వరరావు చేపల వేటకు వెళ్లి చనిపోయాడు. దీంతో జీవనాధారం కోల్పోయాం. మాకు నలుగురు ఆడపిల్లలు. ఇద్దరు పిల్లల పెళ్లి చేశాం. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న మేము ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకుంటే ప్రభుత్వం రూ.5 లక్షలు ఇచ్చింది. ఆదుకున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు.

**- నాయుడు లక్ష్మి, మచిలీపట్నం**



## సెజ్ ప్రమాద బాధితులకు స్పీకర్ అయ్యన్న పరామర్శ

విశాఖపట్టణం(చైతన్యరథం): అచ్చుతాపురం సెజ్‌లో ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో గాయపడి అనకాపల్లి ఉషాప్రైమ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులను, వారి కుటుంబాలను రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితులను, వారికి అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వారికి అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం స్పీకర్ అయ్యన్న పాత్రుడు మీడియాతో మాట్లాడుతూ అచ్చుతాపురం సెజ్ లో జరిగిన ఫార్మా ప్రమాదం దురదృష్టకర సంఘటన అని వ్యాఖ్యానించారు. పరిశ్రమల్లో మూడు నెలలకు ఒక్కసారి సేఫ్టీ ఆడిట్ జరగాలని సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠినమైన నిబంధనలు అమలు చేసేలా చర్యలు చేపడతామని చెప్పారు.

# కల్తీ మద్యం నుంచి విముక్తి

- అక్టోబరు 1 నుంచి నూతన మద్యం విధానం
- అంతర్జాతీయ మద్యం బ్రాండ్లు అందుబాటులోకి తెస్తాం
- గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు
- ఎంఎన్‌సీ డిస్టిలరీస్ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో జగన్‌రెడ్డి తెచ్చిన కల్తీ మద్యం బ్రాండ్లు మొత్తాన్ని నిషేధించి మెరుగైన పాలసీతో ముందుకు వస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సచివాలయంలోని తన చాంబర్‌లో గురువారం కాన్ఫెడరేషన్ ఇండియా ఆల్కహాలిక్ బెవరేజెస్ కంపెనీస్, గ్రెయిన్ బేస్డ్ డిస్టిలరీస్ అసోసియేషన్ ప్రతి నిధులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మల్టీ నేషనల్ కంపెనీలు ఉత్పత్తి చేసే మద్యాన్ని అందుబాటులో ఉంచేలాచూడాలని కంపెనీ ప్రతినిధులు విన్నవించినట్లు మంత్రి తెలిపారు. అదే సమయంలో గ్రెయిన్ బేస్డ్ డిస్టిలరీలు ఉత్పత్తి చేసే మద్యాన్ని విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవకాశం కల్పించాలని, ముడి సరుకు అందించడంలో కూడా ప్రభుత్వం నుంచి సహకారం కావాలని కోరారు. అక్టోబరు 1నుంచి కొత్త మద్యం విధానం అమల్లోకి వస్తుందని, కల్తీ మద్యం, పిచ్చి బ్రాండ్ల నుంచి విముక్తి కల్పిస్తామని తెలిపారు. ప్రజలు కోరుకుంటున్న బ్రాండ్లు అందుబాటులోకి తెచ్చి ధరలు కూడా నియంత్రణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# వన్‌ధన్ యోజనతో మారనున్న గిరిజన బతుకులు

**- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు నరహరి వరప్రసాద్**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ చొరవతో గిరిజనబతుకులు మారనున్నాయని, కేంద్ర ప్రభుత్వ పథకమైన వన్‌ధన్ యోజనతో గిరిజనుల సామాజిక,ఆర్థిక స్థితిగతులు మెరుగుపడనున్నాయని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డా.నరహరి వరప్రసాద్ తెలిపారు. 2018ఏప్రిల్ 14న ప్రారంభమైన వన్‌ధన్ కార్యక్రమాన్ని 2019 నుంచి 2024 మధ్య కాలంలో వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో రాష్ట్రానికి 263 వన్‌ధన్ వికాస కేంద్రాలు మంజూరు కాగా కేవలం ఏడు కేంద్రాలను మాత్రమే పూర్తి చేశారన్నారు. చిన్న,చిన్న అటవీ ఉత్పత్తులైన వెదురుతో చేసిన వస్తువులు, చీపుర్లు, చింతపండు, పసుపు, అడ్డాకులు తయారు చేసే గిరిజనులు తీవ్రంగా నష్టపోయారన్నారు. దేవరపల్లి, లంబసింగి వన్‌ధన్ యోజన వికాస కేంద్రాలలో సైతం సేకరించిన అటవీ ఉత్పత్తులకు వసతుల లేమితో కనీస గిట్టుబాటు ధర రాలేదన్నారు. అడవి నుంచి సేకరించిన చింతపండులో చింత గింజలను వేరు చేసే యంత్రాలను వన్‌ధన్ వికాస కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు వినతులు ఇచ్చినప్పటికీ ఏర్పాటు చేయలేదన్నారు. వన్‌ధన్ యోజనకు కేంద్రం ఇచ్చిన కోట్లాది రూపాయలను పక్కదారి పట్టించి వైకాపా ప్రభుత్వం 13జిల్లాలలోని అరవై లక్షల మంది గిరిజనుల పొట్టగొట్టిందని తీవ్రంగా విరుచుకుపడ్డారు. గిరిజన పారిశ్రామిక ఔత్సాహికులను కలలను వైకాపా ప్రభుత్వం చిదిమేసిందని.. ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేయాల్సిన ట్రైబల్ ఫుడ్ పార్కు సైతం తీరని కలగానే మిగిలిపోయిందన్నారు.

గిరిజనుల సామాజిక-ఆర్థిక ప్రగతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం 100రోజుల్లో 100వన్‌ధన్ వికాస కేంద్రాల నిర్మాణమేలక్ష్యంగా ముందుకుసాగడం ఒక శుభ పరిణామమని కొనియాడారు. కూటమి ప్రభుత్వ లక్ష్యం నెరవేరితే గిరిజనుల జీవితాల్లో గణనీయమైన మార్పు రానుందని భరోసా వ్యక్తం చేశారు. అటవీ ఉత్పత్తులకు మరింత విలువ జోడించాలనే కూటమి ప్రభుత్వ ఆశయం గొప్పదని..అదేజరిగితే గిరిజన ఉత్పత్తులకు ఇప్పుడు వస్తున్న ఆదాయం కంటే మూడు, నాలుగు రెట్లు ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు.ఒక్కో వన్‌ధన్ వికాస కేంద్రానికి రూ.15లక్షల చొప్పున రూ.15కోట్లు సంబంధిత ఐటీడీఏలకు నిధులు మంజూరు చేయడం గిరిజనుల అభివృద్ధిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు. వన్‌ధన్ కేంద్రాలను ఏర్పాటుచేయడమే కాకుండా వాటిల్లో ప్రాసెసింగ్ పరికరాలను ఏర్పాటుచేయడం గిరిజన అటవీ ఉత్పత్తిదారులకు ఎంతో మేలు చేయనుందని ఆశాభావం వ్యక్తంచేశారు. జీడిపప్పు, తేనె, చింతపండు,



పసుపు, చీపుర్లు ఇలా అన్ని గిరిజన ప్రాంతాల ఉత్పత్తు లకు మహర్దశ రానుందన్నారు.గిరిజన సహకార సంస్థ (జీసీసీ) బ్రాండింగ్‌తో గిరిజనులు ఆదాయం నాలుగింతలు పెరగనుందని నరహరి వరప్రసాద్ అన్నారు.

# ఎంపీ, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు

- ఓట్ల కోసం రాజకీయం చేసిన వైసీపీకి ప్రజలే తగిన బుద్ధి చెప్పారు
- 2వ డివిజన్‌లో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ ఓట్ల కోసం రాజకీయం చేసిందని అందువల్లనే ఆపార్టీ 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు పరిమితం అయ్యిందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. టీడీపీ రాజకీయాలు కాకుండా ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి చేస్తుందని ప్రజలు నమ్మి అత్యధిక సీట్లతో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించారని అన్నారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 2వ డివిజన్ కార్మికనగర్, యారంవారి వీధిలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించి స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్మికనగర్ వాటర్ ట్యాంక్ దగ్గర రూ.12 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... రెండో డివిజన్లో కార్మిక నగర్ ప్రాముఖ్యత కలిగిన ప్రదేశమని అన్నారు. ఈ ప్రాంతంలో గతంలో ఏర్పాటు చేసిన డ్రైనేజీ పైపులు ధ్వంసం కావడంతో ఇప్పుడు కొత్తవి ఏర్పాటు చేసుకుంటున్నామని చెప్పారు. ఈ డివిజన్లో కమ్యూనిటీ హాలును ప్రజల అవసరాల నిమిత్తం విస్తరించి అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. ఎంపీ నిధులతో ఈ భవనాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గత ప్రభుత్వంలో ఎంపీ విడుదల చేసిన నిధులకు అంచానాలు కూడా రూపొందించకుండా మున్సిపల్ సిబ్బందిని వైసీపీ నాయకులు అడ్డుకున్నారని చెప్పారు. 2019వ సంవత్సరంలో ఎన్నికల్లో వైసీపీ నాయకులు అధికారంలోకి వచ్చి తూర్పు నియోజకవర్గ పరిధిలోని సుమారు రూ.12 కోట్ల నిధులు మంజూరు కాకుండా నిలిపివేశారని చెప్పారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను నిలిపివేయడం సరికాదన్నారు. దాని వల్ల ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారని చెప్పారు. ఎంపీ, ఎమ్మెల్యే ఎవరూ ఏ అభివృద్ధి కార్యక్రమం చేసినా ప్రజల కోసమేనని అన్నారు. ప్రజల సంక్షేమానికే రాజకీయాలు కాని అభివృద్ధి పనులను అడ్డుకునే రాజకీయాలు ఉండకూడదని అన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు రూ.12 కోట్లు అభివృద్ధి నిధుల మంజూరు కాకుండా నిలిపివేయించడం ద్వారా ఏమి సాధించారని ప్రశ్నించారు. 151 అసెంబ్లీ సీట్ల నుంచి అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కూడా రాని విధంగా కేవలం 11 ఎమ్మెల్యే సీట్లకు పరిమితం అయ్యారని చెప్పారు. ఓట్ల కోసం రాజకీయాలు చేస్తే ప్రజలు ఇచ్చే తీర్పు ఇలాగే ఉంటుందని అన్నారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి చేస్తే ఓట్లు వేస్తారని చెప్పారు. తెలుగుదేశం పార్టీకి వచ్చిన మెజార్టీ ఓట్లు కూడా వైఎస్సార్సీపీకి రాలేదని అన్నారు. ఎంపీ నిధులతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఈ డివిజన్లో ఉన్న కమ్యూనిటీ హాలు మూడు అంతస్తును కూడా నిర్మాణం చేసి తమ ప్రభుత్వ హయాంలోనే ఉపయోగంలోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో సుగసాని కృష్ణప్రసాద్, ముత్యాల కృష్ణ, గూటాల జేమ్స్, గద్దె రమేష్, బందారుపల్లి అనిల్, గొల్లపల్లి వెంకటేశ్వరరావు, ఎలిశల సురేష్, నాగశేషు, పాలరవి, బి.అప్పారావు, గుత్తికొండ కృష్ణమోహన్, పడాల గంగాధర్, తాడి బాబూరావు, కొండా తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల్లో తెలుగు యువతకు అవకాశం కల్పించాలి

- ముఖ్యమంత్రికి కర్నూలు టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు పి.తిక్కారెడ్డి విజ్ఞప్తి




అమరావతి (చైతన్యరథం): గడిచిన ఐదు సంవత్సరాల జగన్ పాలనలో తెలుగుదేశంపార్టీ నాయకులపై కేసులు పెట్టడం, జైలుకు పంపడం జరిగిందని, తెలుగుయువతకు చెందిన ఎంతో మందిపై కేసులు నమోదయ్యాయని, జగన్ ప్రభుత్వాన్ని ధీటుగా ఎదుర్కొని చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడంలో యువత కీలక పాత్ర పోషించిందని వారికి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు పి.తిక్కారెడ్డి విజ్ఞప్తి చేశారు. రానున్న రోజులలో ప్రభుత్వం నియమించే కార్పొరేషన్ పదవులలో ప్రతి నియోజకవర్గం నుండి తెలుగుయువత సభ్యులకు అవకాశం కల్పించి ప్రోత్సాహించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. గురువారం రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరాం చినబాబు, పార్టీ నాయకులు పర్వీనాజ్, దొరస్వామినాయుడు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వై.నాగేశ్వరరావుయాదవ్ తో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా మీడియా ప్రతినిధుల సమావేశంలో ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి రాక్షసపాలనను ఎదిరించి, రాష్ట్రంలోని అన్ని జిల్లాలో తెలుగుయువత కార్యకర్తలకు మనోధైర్యాన్నిచ్చి, గత ఎన్నికల్లో పార్టీకి పనిచేసేందుకు కార్యోన్ముకులను చేసి పార్టీ విజయం కోసం తెలుగుయువత నేతలు ఎంతో కృషి చేశారని అన్నారు. తెలుగుయువత అధ్యక్షుడిగా ఉన్న శ్రీరాం చినబాబుపై 40కి పైగా పోలీస్ కేసులు ఉన్నాయని, పార్టీ ఆదినేత కూడా తెలుగుయువతలో శ్రమించిన వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని, పదవుల భర్తీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది కనుక వీలైనంత మేరకు ఎక్కువ మంది యువతకు అవకాశం కల్పించాలని కోరారు.

శ్రీరాం చినబాబు మాట్లాడుతూ... శాసనసభను గౌరవసభగా మార్చిన తర్వాతనే తిరిగి సభలో అడుగు పెడతాననీ నాడు శాసనసభలో ప్రతిజ్ఞ చేసి బయటకు వచ్చిన చంద్రబాబును... తిరిగి గౌరవంగా సభకు పంపించేందుకు యువత ఎంతో కృషి చేసిందన్నారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో సైతం యువత ఎంతో చురుగ్గా పాల్గొని పార్టీ గెలుపు కోసం పనిచేశారని అన్నారు. తెలుగుదేశంపార్టీ ఎన్నికలకు ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలులోకి వస్తున్నాయని, అన్నా క్యాంటీన్లు కూడా ప్రారంభించారని, త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా అమలులోకి రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపీనాథ్, వంశీధర్రెడ్డి, సురేష్, యస్. అబ్బాస్, కె. నాగేంద్ర, గట్టు తిలక్, యస్. షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం ప్రమాదానికి కారణం

# గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే

- మండిపడ్డ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం భద్రతా ప్రమాణాలు, పాటించకుండా ఫార్మా కంపెనీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో ఘటన జరిగి అనేకమంది మృతి చెందారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. గురువారం అచ్యుతాపురం ఘటనపై ఎమ్మెల్యే ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదం తనను తీవ్రంగా కలిసి వేసిందని అదేవిధంగా వైసీపీ నేతలు వెంటనే ప్రభుత్వంపై బురదజల్లే విధంగా అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గమని, ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడవకముందే ఈ ఘటనకు ఈ ప్రభుత్వమేనని ప్రచారం చేయడం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో 119 ప్రమాదాలు విశాఖపట్నంలోనే జరగగా 120 మంది చనిపోయారని అప్పుడు వైసీపీ నేతలు అందరూ ఎక్కడికి పోయారని ఆమె ప్రశ్నించారు. కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాలను తనిఖీ చేయవలసిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంటే దాన్ని గాలికి వదిలేసి నేడు విమర్శలకు దిగటం వైసీపీ నేతలకు తగదని గళ్ళా మాధవి హితవు పలికారు. మీ ఫార్మా కంపెనీకి ఇద్దరు యజమానులు అని, ఇరువురి మధ్య కలహాల నేపథ్యంలో కంపెనీ భద్రతను గాలికి వదిలేసారని తెలుస్తుందన్నారు. ఘటన జరిగిన వెంటనే హోం మంత్రి హుటాహుటిన రోడ్డు మార్గాన విజయవాడ నుండి విశాఖకు చేరుకొని సహాయక చర్యలను వేగవంతం చేసి మృతుల సంఖ్యను తగ్గించగలిగారని గళ్ళా మాధవి తెలిపారు. బాధితులందరికీ అండగా నిలవడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షతగాత్రులను, మృతుల కుటుంబాలను పరామర్శించి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం ప్రకటించారన్నారు. మృతులు, గాయపడిన వారికి తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని గళ్ళా మాధవి తెలిపారు.

# అన్న క్యాంటీన్ ట్రస్ట్‌కు రూ.10 వేలు అందజేత



జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌లో పేద ప్రజలకు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మాజీ వార్డ్ కౌన్సిలర్ కంచరకుంట్ల శ్రీనివాసరెడ్డి, నీరజ కుమారుడైన కంచరకుంట్ల రాహుల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్ (ట్రస్టు)కు 10,000 రూపాయలను తాతయ్య చేతుల మీదుగా నిర్వాహకులైన మైనేని రాధాకృష్ణకి అందజేశారు.



రైలు ప్రమాదంలో రెండు కాళ్ళు కోల్పోయిన దివ్యాంగుడికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం

# దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నారు

◆పేదల ఇంటి పట్టాలను అమ్ముకున్న వైసీపీ నేతలు

◆మండిపడ్డ టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



చిత్తూరు (చైతన్యరథం): దొంగలు దొంగలు కలిసి ఊళ్లు పంచుకుని తిన్నట్లుగా వైసీపీ నేతలు ఎక్కడికక్కడ పేదల్ని దోచుకుతిన్నారని టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు చెందాల్సిన ఇళ్ళ పట్టాలను వైసీపీ నేతలు కొట్టేశారని, అర్హులైన వారికి పట్టాలు ఇవ్వకుండా తమ వారికి కేటాయించి సొమ్ము చేసుకున్నారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం అరగొండ గ్రామ పంచాయతీలోని చారాల చుట్టుపక్కల గ్రామస్థులు తమకు ఇంత వరకు ఇళ్ల పట్టాలు కేటాయించాలంటూ మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టిన వారికి సప్తగిరి ప్రసాద్, టీడీపీ నేతలు తమ సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం సప్తగిరి ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ... గత ఐదేళ్ల జగన్ పాలనలో ఇంటి పట్టాలు పేరుతో వైసీపీ నాయకులు అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వకుండా, వైసీపీ కార్యకర్తలకి, అర్హత లేనివారికి, ఇళ్లు ఉన్నవారికే రెండు లేదా మూడు పట్టాలు ఇచ్చి వారి నుండి డబ్బులు వసూలు చేశారని అన్నారు. ఇళ్ల పట్టాల పంపిణీలో జరిగిన అవకతవకలపై వెంటనే విచారణ చేపట్టాలన్నారు. కులం చూడం! మతం చూడం! ప్రాంతం చూడం! అందరికీ ఇంటి పట్టాలి ఇచ్చేస్తాం!! అని ప్రచారం చేసుకున్న వైసీపీ నాయకులు... ఇంటి పట్టాలు ఇవ్వడంలో నాడు పక్షపాతంతో వ్యవహరించారన్నారు. నియోజకవర్గంలో రైతుల వద్ద నుండి బలవంతంగా తీసుకున్న డీకేటి భూములు ఇష్టా రాజ్యాంగా తమ వారికి కట్టబెట్టి నిబంధనలను తుంగలో తొక్కారని అన్నారు. అప్పటి మండల రెవెన్యూ అధికారులు వీఆర్వోలు సైతం వైసీపీ నాయకులకు వంతపాడారని వారిపై సైతం విచారణ చేపట్టాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మధు కుమార్, సోషల్ మీడియా శరవణ కుమార్, రైతు కార్యదర్శి బాబు నాయుడు, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, రైతు కార్యదర్శి జయపాల్, మరియు అరగొండ గ్రామ పంచాయతీకి చెందిన మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# రాష్ట్రానికే తలమానికంగా నెల్లూరు నగరవనం

❑పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): మూడు వందల ఎకరాల్లో రూ.4 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేస్తున్న నగరవనం రాష్ట్రానికే తలమానికంగా మారుబోతుందని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం నగరవనం పనులను ఆయన పరిశీలించారు. గత ప్రభుత్వం నగరవనం పనులను గాలికొదిలేసిందని, నాడు ఈ ప్రాజెక్టు చేపట్టేందుకు ఆనాటి ప్రభుత్వానికి అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చానని అయినా ఏనాడు వాటిని పట్టించుకోలేదన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నగరవనం పనులను చేపట్టడం జరిగిందని, పనులు సైతం చాలా స్పీడ్ గా జరుగుతున్నాయని మరికొద్ది రోజుల్లో ప్రజలకు ఈ నగరవనం ఎంతో అహ్లాదాన్ని పంచుతుందన్నారు. ఈ నగరవనం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, నారా లోకేష్‌లను ఆహ్వానిస్తామని, ప్రజలు సైతం ఈ నగరవనంను సందర్శించాలని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం బాటలు

❑ ఎం.దారు నాయక్ టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు



అమరావతి (చైతన్యరథం):గత వైకాపా ప్రభుత్వంలో కనీస స్థాయిలోనూ మౌలిక సదుపాయాల కల్పన జరగలేదని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం దారు నాయక్ విమర్శించారు. విజయవాడలో ఆయన మాట్లాడుతూ, పంచాయతీరాజ్ శాఖకు రావలసిన నిధులు దారి మళ్లించారని అన్నారు. జలజీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం ఉపయోగించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయితీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు 990 కోట్లు, జలజీవన్ మిషన్ పథకానికి రాష్ట్రం వాటా 500 కోట్లు ఎన్డీఏ ప్రభుత్వం విడుదల చేయనుందన్నారు. గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి వెలుగులు నింపి పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేస్తామన్నారు. గ్రామీణాభివృద్ధిలో కీలకమైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు జవ సత్వాలు అందించి పూర్వ వైభవం కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని అన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికీ అవసరమైన విద్యుత్తు, గ్యాస్, మరుగుదొడ్డి, నీటి కుళాయి వంటివి అందించేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలి. వీధి దీపాలు, మురుగు కాలువలు, సిమెంట్ రోడ్లు, తాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల యాజమాన్యం వంటి సౌకర్యాలు కల్పించాలని సంకల్పించామన్నారు. నేడు మళ్లీ నిధులు, కొత్త విధానాల ద్వారా గ్రామాల్లో సమూల మార్పులు ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చి అభివృద్ధికి బాటలు వేయనున్నది అని ఎం.దారు నాయక్ వివరించారు.

# వివక్ష లేకుండా అభివృద్ధి చేసి చూపిస్తాం

●గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో ఎటువంటి వివక్షత లేకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ కార్పొరేటర్లు గెలిచిన ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేయకుండా వివక్షత చూపారని... మా కూటమి ప్రభుత్వంలో వివక్షత లేకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. గురువారం 9వ డివిజన్ ఆంజనేయ స్వామి గుడి రోడ్‌లోని 46.50 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్‌లకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... గుంటూరు తూర్పుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో అభివృద్ధి దిశగా పయనిస్తుందని పాత గుంటూరులో ఉన్న రోడ్డు డ్రైనేజీ సమస్యలు త్వరలోనే పరిష్కరించబోతున్నామని గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని మా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి పరుగులు తీస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, జాగర్లమూడి శ్రీనివాస్, జస్వంత్,అల్లం బాజీ,జడ సురేష్,వెంకటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

# ఇకనైనా బుద్ధి మార్చుకో 'కరకట్ట కమల్‌హాసన్'

❑చంద్రబాబుపై బురదజల్లేందుకే న్యాయస్థానాల్లో కేసులు వేస్తున్న ఆళ్ళ రామకృష్ణారెడ్డి

❑అధికారులు, యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా అచ్యుతాపురం ఘటన

❑టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్న చందంగా ఉంది వైసీపీ నాయకుల దుస్థితి. ఓటుకు నోటు కేసులో ఇప్పటికే అనేకసార్లు న్యాయస్థానాల నుంచి మొట్టికాయలు తిన్న ఆళ్ళ రామకృష్ణారెడ్డికి మరోసారి చెంపచెళ్లు మనిపించేలా సుప్రీం కోర్టు సమాధానం ఇచ్చిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిపై బురదజల్లేందుకు అనునిత్యం ప్రయత్నం చేస్తున్న కరకట్ట కమల్‌హాసన్ ఇకనైనా తన బుద్ధి మార్చుకోవాలని సూచించారు. చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యంలేకనే 2019- 2024 మధ్య కాలంలో 12 కేసులు పెట్టి వేధించారని, 15 సభాసంఘాలు, 2 మంత్రివర్గ సంఘాలు, 4 న్యాయ విచారణ సంఘాలు, సీబీసీఐడీ వంటి ఉన్నతాధికారులతో విచారణ చేయించి ఏటువంటి ఆధారాలు చూపించలేక చతికలపడ్డారని ఎద్దేవా చేశారు. 'వై నాట్ 175' అంటూ ఎగిరెగిరిపడ్డ వైసీపీని మొన్నటి ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని, దీంతో ఏం చేయాలో తెలియని దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఆ పార్టీ నేతలు అర్థంపర్థం లేని వాదనలతో మీడియా, ప్రజల్ని, కోర్టులను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నేరాలు చేసేవాళ్లు నేరాలు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు ఏవిధంగా అందించాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తుంటే.. వాటిని చెడగొట్టేందుకు జగన్మోహన్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నాడని మండిపడ్డారు. ఈ మేరకు గురువారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... 'అధికారం కోల్పోయిన అనంతరం వైసీపీ నేతలు అధర్మం గెలిచింది, అన్యాయం జరిగిందంటూ రాష్ట్ర ప్రజల తీర్పును తప్పుబడుతూ అధికారపక్షంపై అక్కసు వెళ్లగక్కడం... అసత్యాల ప్రచారంతో రాష్ట్ర ప్రజల్లో అయోమయాన్ని సృష్టిస్తున్నారు. ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్యాన్ని వైసీపీ నేతలు పాతరేశారు. వ్యవస్థల మూల స్తంభాలను కూలదోశారు. నిరంకుశ పాలనతో పేట్రేగిపోయారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి దోచుకున్నారు. ప్రకృతి వనరులను దోచేసి పర్యావరణాన్ని కుప్పకూల్చారు. శాండ్, ల్యాండ్, వైన్, మైన్, చివరకు కరోనానూ కూడా వదల్లేదు. లక్షల కోట్ల ప్రజాధనం దోచుకుతిన్న జగన్‌రెడ్డి అండ్ గ్యాంగ్.. ఇప్పుడు ఏమీ ఎరుగని అమాయకులుగా సుద్దపూస కబుర్లు చెబుతుంటే ప్రజలు వింటారా? సహిస్తారా?. ఎన్ని ఛీత్కారాలు ఎదురైనా వైసీపీ నేతలు మారరుగాక మారరు. అందుకే ప్రజలే జాగ్రత్తపడాలి. రాష్ట్ర పునర్నిర్మాణానికి అంకితమైన ప్రజా ప్రభుత్వంపై వైసీపీ చిమ్ముతోన్న విషాన్ని ప్రజలే తిప్పికొట్టాలి. జాలిచూపించి ఐదేళ్లు అధికారమిచ్చినందుకు రాష్ట్రాన్ని మూడు దశాబ్దాల వెనక్కినెట్టిన ప్రజాకంటక పాలకుల్ని ఉపేక్షించడం ఎంతమాత్రం సహేతుకం కాదు. ఎవరి పాలనలోనైతే రాష్ట్రం వికసిస్తుందని ప్రజలు బలంగా నమ్మారో... ఆ నాయకుడు చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రాభివృద్ధి చిగురులు తొడుగుతోంది. మన భవిష్యత్తు తరాలు సంతోషంగా ఉండాలంటే జగన్‌రెడ్డి అతని అనుచరగణాన్ని సమాజం నుంచి తరిమికొట్టాలి.' అని మోహనకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు.

### అధికారులు, యాజమాన్యం నిర్లక్ష్యంతోనే అచ్యుతాపురం ఘటన

అధికారులు, యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా విశాఖ జిల్లా అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో పెను ప్రమాదం చోటుచేసుకుందని ఫలితంగా 18 మంది నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని మన్నవ మోహనకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని, బాధిత కుటుంబాలకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించారు. రసాయ పరిశ్రమల నిర్వహణపై అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని, కానీ కాసుల కక్కుర్తి కోసం భద్రతా ప్రమాణాలను గాలికొదిలేశారని మండిపడ్డారు. గతంలో ఎల్జీ పాలిమర్స్‌లో కూడా ఇదే నిర్లక్ష్యం తలెత్తిందని, అదే అధికారిని తీసుకువచ్చి మళ్ళీ అచ్యుతాపురం సెజ్ ప్రాంతంలో వైసీపీ ప్రభుత్వం నియమించిందని మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గత వైసీపీ పాలనలో పరిశుభ్రత పట్ల నిర్లక్ష్యం.. రోగాలబారిన ప్రజలు

◆ అతిసార వ్యాధితో మరణించిన కుటుంబాలకు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆర్థిక సాయం

మడకశిర (చైతన్యరథం): నియోజకవర్గంలోని గుడిబండ మండలం, కొంకల్లు, రోళ్ళమండలం ఎం. రాయపురం గ్రామాల్లో అతిసారం వ్యాధితో మరణించిన కుటుంబాలను నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు గురువారం పరామర్శించారు. బాధితులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మరణించిన కుటుంబాలకు రాజు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఎంఎస్ రాజు మీడియాతో మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం పాలకుల



నిర్లక్ష్యం వల్లే నియోజకవర్గంలో అతిసార వ్యాధి ప్రబలిందన్నారు. మడకశిర నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామాలలో స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమం వైసీపీ పాలనలో ఏమాత్రం చేపట్టలేదని ఫలితంగా పరిసరాలన్నీ దుర్గంధం వెదజల్లి ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. తాగునీరు సైతం కలుషితం కావడంతో అనేక మంది ప్రజలు అతిసార వ్యాధి బారినపడి చనిపోవడం బాధాకరమన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టించుకోలేదని, దోచుకోవడమే పనిగా పెట్టుకుని రాష్ట్రాన్ని లూటీ చేశారని మండిపడ్డారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో మడకశిర నియోజకవర్గ ప్రాంత ప్రజలకు అండగా ఉంటూ భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు ఎదురు కాకుండా ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే విధంగా పనులు చేపడతానని ఎం.ఎస్ రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా వైద్య అధికారులు, మరియు ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, ఎమ్ పీడీవో, మండల కన్వీనర్లు మద్దనకుంటప్ప, దాసిరెడ్డి, కార్యదర్శులు క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

◆ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బొండా

విజయవాడ (చైతన్యరథం): మెగాస్టార్ చిరంజీవి అద్భుతమైన నటుడు అని రాష్ట్రవ్యాప్తంగా అనేక నగరాల్లో, పల్లెల్లో మెగా మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి మెగా అభిమానులు తమ అభిమానాన్ని ప్రజలకు పంచుతున్నారని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. గురువారం సినీనటుడు చిరంజీవి జన్మదినం సందర్భంగా కండ్రిక సెంటర్‌లో జనసేన కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మెగా స్టార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గరుడ కంటి, దంత వైద్యశాల వారిచే ఉచిత కంటి, దంత వైద్య శిబిరం నిర్వహించారు. రక్తదానం చేయండి మరో ప్రాణాన్ని కాపాడండి, నేత్రదానం చేయండి మరొకరికి చూపు ఇవ్వండి అంటూ చిరంజీవి పిలుపునిచ్చారో అదే దిశగా అడుగులు వేస్తూ గరుడ కంటి ఆసుపత్రి వారు ఉచితంగా కంటి పరీక్షలు చేసి కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. జనసేనతో పాటు ఎన్డీయే కూటమి పార్టీల సభ్యులు స్వచ్ఛందంగా అన్ని సెంటర్లలో ఇలాగే సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బొండా ఉమా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన రహీమ్, కమ్మిళ్ల సోమనాథం, టీడీపీ కె.రవికుమార్, పలగాని శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధి

◆ టీడీపీ యువనాయకుడు గద్దె క్రాంతి కుమార్



విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చదువుకు అధిక ప్రాధాన్యత ఇస్తారని, చదువు ద్వారానే పేద కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థానంలోకి వెళ్ళడం జరుగుతుందని టీడీపీ యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు.గురువారం ఉదయం అశోక్ నగర్లో తూర్పు టీడీపీ కార్యాలయంలో 3వ డివిజన్ గుణదలకు చెందిన వడ్లపాటి శిరీష కుమార్తె కాలేజీ ఫీజు నిమిత్తం రూ.15 వేలు ఆర్థిక సహాయాన్ని గద్దె క్రాంతికుమార్ తన సొంత నిధుల నుంచి అందజేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతికుమార్ మాట్లాడుతూ... వడ్లపాటి శిరీష కుమార్తె వడ్లపాటి హర్షిత శారద కాలేజీలో ఇంటర్ పూర్తి చేసుకున్నారని, కాని కాలేజీ ఫీజు బకాయి ఉండటంతో సర్టిఫికేట్లు పొందలేకపోతున్నారని తనకు దృష్టికి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో హర్షిత కాలేజీ ఫీజులు నిమిత్తం తాము రూ.15 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని, చదువు ద్వారానే ఏదైనా సాధించవచ్చని, తమ బిడ్డలకు ఎన్ని కోట్ల ఆస్తులు ఇచ్చినా తరిగిపోతాయి గాని చదువు అనే ఆస్తి ఏనాటికి తరిగిపోదన్నారు. చదువు యొక్క ప్రాధన్యతను తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను, బ్యాగులను సకాలంలో ఉచితంగా అందజేస్తున్నారన్నారు. ఇంటర్ కళాశాల స్థాయిలో మధ్యాహ్న భోజనాన్ని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమలు చేస్తే వైసీపీ ప్రభుత్వం ఆ పథకాన్ని కూడా కళాశాలల్లో తీసివేశారని చెప్పారు. చంద్రబాబు నాయుడు అంబేద్కర్ విద్య పేరుతో పేద విద్యార్థులను విదేశాలలో ఉన్నత చదువులు చదివించారన్నారు. ఆ పథకాన్ని గత వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు.

# జగన్ ఓ నీచ రాజకీయ నాయకుడు

◆ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది చాలక ప్రభుత్వంపై నిందలా..

◆ విశాఖ ఫార్మాసిటీలో ప్రమాదం దురదృష్టకరం

◆ ప్రమాదంపై జగన్ దుష్ట రాజకీయాలు

◆ మండిపడ్డ ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ




ఒంగోలు (చైతన్యరథం): విశాఖ ఫార్మాసిటీలో దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదాన్ని కూడా జగన్మోహన్‌రెడ్డి రాజకీయాలకు వాడుకోవడం అతని నీచ మనస్తత్వాన్ని తెలియజేస్తుందని జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ జెడ్పీ ఛైర్మన్ నూకసాని బాలాజీ గురువారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. 17 మంది మృతిచెందడం, 36 మంది గాయపడటం రాష్ట్రంలోని ప్రతిఒక్కరినీ కలచివేసిందన్నారు. తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మృతుల కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారన్నారు. అంతేకాకుండా ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల చొప్పున పరిహారం ప్రకటించారని తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.50లక్షలు, స్వలంగా గాయపడిన వారికి రూ.25లక్షలు ప్రకటించారని, ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారన్నారు. అయితే జగన్మోహన్‌రెడ్డి దీనిపై కూడా రాజకీయాలు చేయడం చూస్తుంటే అతని మానసిక స్థితి ఎలా ఉందో అర్థమవుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో ఎన్నో ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, అప్పుడు కనీసం బాధిత కుటుంబాలను జగన్ పరామర్శించిన దాఖలాలు లేవని విమర్శించారు. విశాఖ పాలిమర్స్ బాధితులకు న్యాయం చేయాలని సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకు గుంటూరుకు చెందిన రంగనాయకమ్మపై జగన్ కేసులు పెట్టి వేధించిన విషయం ఇంకా మర్చిపోలేదన్నారు. జగన్ అధికారం లేకుండా అరగంట కూడా ఉండలేకపోతున్నాడని దుయ్యబట్టారు. ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తున్నాడని, ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అల్లర్లు సృష్టించి పరిశ్రమలు రాకుండా చేసేందుకు నానా యాగీ చేస్తున్నాడని మండిపడ్డారు. అక్రమ కేసులు పెడుతున్నారని జగన్ మాట్లాడుతుంటే జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బాధితులపైనే కేసులు పెట్టిన చరిత్ర జగన్మోహన్‌రెడ్డిది అన్నారు. వైసీపీ లీగల్ సెల్ పటిష్టం చేస్తామని జగన్ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్‌కు వ్యతిరేకంగా కోర్టులలో తీర్పులు వచ్చినప్పుడు కోర్టులపైన, జడ్జిలపైన వైసీపీ సైకో బ్యాచ్ నిరాధార ఆరోపణలు చేసిన విషయం అందరికీ గుర్తుందన్నారు. జగన్‌కు చట్టం, న్యాయం ఇప్పుడే గుర్తుకువస్తున్నాయని, ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాత్రం పట్టించుకోలేదన్నారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తన దగ్గర పనిచేసే దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి కారులో డోర్ డెలివరీ చేసి వచ్చాడని, అప్పుడు సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని జగన్ పరామర్శించాడా అని ప్రశ్నించారు. విశాఖలో దళిత డాక్టర్ సుధాకర్‌ను కరోనా సమయంలో మాస్క్ అడిగిన పాపానికి నడిరోడ్డుపై చేతులు వెనుకకు విరిచి పోలీసుల చేత కొట్టించాడని, మానసిక వేదనతో సుధాకర్ చనిపోవడానికి కారణమయ్యాడని తెలిపారు. అప్పుడు సుధాకర్ కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదన్నారు. రాష్ట్రంలో ఎంతోమంది జగన్ అరాచకాలకు బలైపోయారని, ఆ ఉసురు తగిలే గత ఎన్నికల్లో నామరూపాలు లేకుండా పోయాడని విమర్శించారు. కచ్చులూరులో బోటు ప్రమాదం జరిగితే 20 రోజులైనా మృతదేహాలను బయటకు తీయించలేకపోయారని, అప్పుడు కూడా 20 మందికి పైగానే చనిపోయారని, అప్పుడు బాధితులకు జగన్ ఎంత పరిహారం ఇచ్చారో చెప్పాలన్నారు. రాష్ట్రంలోని వ్యవస్థలన్నింటినీ జగన్మోహన్‌రెడ్డి నాశనం చేశారన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నీ చక్కదిద్దుకుంటూ వస్తుంటే మరోవైపు జగన్ కుట్ర రాజకీయాలకు తెరలేపుతున్నాడని ఆరోపించారు. జగన్ మాటలు నమ్మే స్థితిలో జనం లేరన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించే వ్యక్తి చంద్రబాబునాయుడు అని స్పష్టం చేశారు.

# గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

◆ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పిలుపు

నెల్లూరు (చైతన్యరథం): గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరులోని ఆమె నివాసంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో గ్రామసభల ద్వారా సమష్టి నిర్ణయాలు తీసుకునే ప్రజాస్వామిక సాంప్రదాయాన్ని గత వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. గ్రామసభలు తిరిగి నిర్వహించడం ద్వారా ఆ సత్ సాంప్రదాయాన్ని తిరిగి కొనసాగించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆలోచనల మేరకే ప్రతి పంచాయతీలో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రెండో విడత 15వ ఆర్థిక సంఘ నిధులను విడుదల చేసిందన్నారు. గ్రామసభలు నిర్వహించకుండా, గ్రామ




పంచాయతీల బ్యాంకు ఖాతాలకు ఒక్క రూపాయి కూడా జమ చేయకుండా, ఆర్థిక సంఘ నిధులను గత వైసీపీ ప్రభుత్వం పక్కదారి పట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసభలకు హాజరై గ్రామాలలోని సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని ఆమె ప్రజలను కోరారు.

# వైద్యురాలి హత్యాచార దర్యాప్తు పురోగతిపై సుప్రీంకోర్టుకు సీబీఐ నివేదిక

కోల్‌కతా: కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో రెసిడెంట్ డాక్టర్‌పై హత్యాచార ఘటన దర్యాప్తు పురోగతిపై సీబీఐ గురువారం సుప్రీంకోర్టుకు నివేదికను సమర్పించింది. సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ జేడీ పార్దీవాలా, మనోజ్ మిశ్రాతో కూడిన బెంచ్ ఆగస్టు 20న ఈ కేసును సుమోటోగా స్వీకరించి వాదనలు వింటోంది. వైద్యురాలి హత్య తర్వాత సీబీఐను స్టేటస్ రిపోర్టు కోరగా, దానిని సమర్పించింది.

హత్య, ఆ తర్వాత విధ్వంసంపై మంగళవారం జరిగిన విచారణలో న్యాయస్థానం పశ్చిమబెంగాల్ ప్రభుత్వ వైఖరిలోని పలు లోపాలను తప్పుపట్టింది. ఈనేపథ్యంలో మమత సర్కారు కూడా నేడు స్టేటస్ రిపోర్టు న్యాయస్థానానికి సమర్పించనుంది.

ప్రముఖ న్యాయవాది కపిల్ సిబాల్ నేతృత్వంలోని 21 మంది న్యాయవాదుల బృందం పశ్చిమబెంగాల్‌కు ప్రాతినిధ్యం వహిస్తోంది. ఇక సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అధ్వర్యంలో ఐదుగురు న్యాయవాదుల బృందం కేంద్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తోంది.

మంగళవారం జరిగిన విచారణలో ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ తీరుపై మండిపడింది. అంత ఘోరం జరిగితే.. ఆత్మహత్య అని ఎలా చెప్పారంటూ ప్రశ్నించింది. కొన్ని మీడియా సంస్థలు బాధితురాలి ఫొటో, పేరును ప్రచురించడంపైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. విచారణ సందర్భంగా బెంగాల్ ప్రభుత్వం, కోల్‌కతా పోలీసులు, మెడికల్ కాలేజీ



అధికారుల తీరుపై ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. ఈ ఘటనలో నేరాన్ని ఉదయాన్నే గుర్తించినట్లు తెలిసింది. కానీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ మాత్రం దీన్ని ఆత్మహత్య కేసుగా సమాచారం అందించే ప్రయత్నం చేశారు. ఎస్‌ఐఆర్ నమోదు కూడా ఆలస్యమైంది. మధ్యాహ్నం 1.45 గంటల నుంచి 4 గంటల మధ్య శవ పరీక్ష పూర్తయ్యింది. కానీ, మృతదేహాన్ని అంత్యక్రియలకు అప్పగించిన 3 గంటల తర్వాత రాత్రి 11.45 గంటలకు ఎందుకు నమోదు చేయాల్సివచ్చింది? అధికారులు, పోలీసులు ఏం చేస్తున్నారు?" అని సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం నాదు నిలదీసింది.

### వైద్యులు తక్షణమే విధుల్లో చేరాలి:సుప్రీంకోర్టు

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటనపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ ఘటనను నిరసిస్తూ గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్న వైద్యులు తక్షణమే విధుల్లో చేరాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. వైద్యులు పనిచేయకపోతే ప్రజారోగ్య వ్యవస్థ ఎలా నడుస్తుందని ప్రశ్నించింది.

"వైద్యం కోసం వస్తున్న పేదలను విస్మరించలేం. మీ ఆందోళన కారణంగా పేదలు నష్టపోకూడదు. మీరు వెంటనే విధుల్లో చేరండి. మీరు విధుల్లో చేరిన తర్వాత మీపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూస్తాం" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టంచేసింది.

### ఆరోజు ఆసుపత్రి నేలపైనే నిద్రించా: సీజేఐ

ఈసందర్భంగా సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఆసుపత్రుల్లో వసతులు, పని పరిస్థితులు ఎలా ఉంటాయో మేం అర్థం చేసుకోగలం. మేము కూడా ప్రభుత్వాసుపత్రులకు వెళ్లాం. ఒకసారి మా కుటుంబంలోని వ్యక్తి అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరితే అ రోజు నేను నేలపైనే నిద్రించాల్సి వచ్చింది. దాదాపు 36 గంటల పాటు వైద్యులు ఏకధాటిగా పని చేస్తుంటారు" అని సీజేఐ గుర్తుచేసుకున్నారు.

### బాలికలపై లైంగిక దాడి కేసు

# బాంబే హైకోర్టు సుమోటోగా విచారణ

మహారాష్ట్ర : అభం శుభం తెలియని పసివాళ్లపై కామంతో కళ్లు మూసుకుపోయిన ఓ పాఠశాల స్వీపర్ లైంగిక దాడికి పాల్పడిన ఘటన మహారాష్ట్రలో కలకలం సృష్టిస్తోంది. దీనిని గురువారం బాంబే హైకోర్టు సుమోటోగా విచారణకు చేపట్టింది. ఈనేపథ్యంలో కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. "పిల్లలకు పాఠశాలలు సురక్షితమైన ప్రదేశాలు కాకపోతే.. ఇక విద్యాహక్కు గురించి మాట్లాడటంలో ఎలాంటి అర్థం లేదు" అని వ్యాఖ్యానించింది.

బాధిత కుటుంబాలు ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక పోలీసులు కేసు నమోదు చేయడంలో విఫలం కావడంపై కోర్టు తీవ్రంగా స్పందించింది. "ఇలాంటి పరిస్థితి షాక్‌కు గురిచేస్తోంది. ఈ ఘటన గురించి పాఠశాల యాజమాన్యానికి ఫిర్యాదు అందిందా..? మీరు ఏదైనా కేసు నమోదు చేశారా..? ఈ నేరం గురించి రిపోర్టు చేయనందుకు పాఠశాల యాజమాన్యాన్ని కూడా విచారించేందుకు పోక్సో చట్టం అనుమతిస్తుంది" అని రాష్ట్ర ప్రభుత్వం, పోలీసుల్ని ఉద్దేశించి పేర్కొంది. దీనిపై రాష్ట్రం తరపున వాదిస్తోన్న అడ్వకేట్ జనరల్ బీరేంద్ర సరాఫ్ సమాధానమిస్తూ.. "సిట్ ఏర్పాటు చేశాం. అది విచారణ జరుపుతుంది" అని తెలిపారు.

కానీ ఆ సమాధానంపై న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎస్‌ఐఆర్ నమోదైన వెంటనే పాఠశాలపై కేసు పెట్టి ఉండాల్సిందని అభిప్రాయపడింది. రెండో బాలిక పేరు ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించింది. ఆ బాధిత చిన్నారులు భయం నుంచి బయటపడేందుకు కౌన్సిలింగ్ ఇప్పించారా..? అని



ఆరా తీసింది. అలాగే ఇప్పటివరకు జరిగిన విచారణకు సంబంధించిన వివరాలు సమర్పిచాలని ఆదేశించింది.

మహారాష్ట్రలోని థాణె జిల్లా బద్లాపూర్ పట్టణంలోని ప్రముఖ పాఠశాలలో ఈ లైంగిక దాడి ఘటన జరిగింది. బాధితులు ఇద్దరూ నర్సరీ విద్యార్థులు. అంతర్గత అవయవాల వద్ద నొప్పిగా ఉందని ఒక బాలిక తన తల్లిదండ్రులకు చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చింది. పాఠశాలకు వెళ్లడానికే భయపడిపోతున్న మరో బాలికను వైద్యుల వద్దకు తీసుకెళ్లినప్పుడు ఆ చిన్నారిపైనా ఇలాంటి దుశ్చర్య జరిగినట్లు తేలింది. వారు పోలీసులకు ఫిర్యాదు చేసినా తొలుత స్పందన కరవైంది. తర్వాత స్వీపర్ను పోక్సో చట్టం కింద అరెస్టు చేశారు. ఇక ఈ ఘటన గురించి తెలిసి వందల సంఖ్యలో ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఆగ్రహంతో దిగిపోయారు. బద్లాపూర్ రైల్వేస్టేషన్లో పట్టాలపై బైఠాయించడంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ ఘటనపై దర్యాప్తునకు మహారాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది.

# మహిళలపై లైంగిక దాడుల నియంత్రణకు కఠిన చట్టం తేవాలి

### ◆ప్రధాని మోదీకి మమతా బెనర్జీ లేఖ

కోల్‌కతా: దేశవ్యాప్తంగా మహిళలు, బాలికలు, చిన్నారులపై లైంగిక దాడులు ఆందోళన రేకెత్తిస్తున్నాయని, వీటి నియంత్రణకు కఠిన చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రధాని నరేంద్ర మోదీకి గురువారం ఓ లేఖ రాశారు. కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచార ఘటన కలకలం రేపిన క్రమంలో ప్రధాని మోదీకి మమతా బెనర్జీ లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

దేశవ్యాప్తంగా రోజూ దాదాపు 90 లైంగిక దాడుల కేసులు నమోదవడం భయోత్పాతం కలిగిస్తోందని లేఖలో మమతా బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారని పశ్చిమ బెంగాల్ సీఎం ముఖ్య సలహాదారు అలపన్ బందోపాధ్యాయ్ గురువారం వెల్లడించారు. దేశవ్యాప్తంగా మహిళలపై పెరుగుతున్న అరాచకాలు సమాజంలో విశ్వాసాన్ని, మనస్సాక్షిని ప్రభావితం చేస్తున్నాయని ఈ లేఖలో ఆమె పేర్కొన్నారు. మహిళలు భద్రతతో విశ్వాసంతో జీవించేలా చూసేందుకు ఈ అరాచకాలకు చరమగీతం పాడేందుకు పూనుకోవడం మన కర్తవ్యమని లేఖలో ప్రస్తావించారు.

అత్యంత హేయమైన ఈ తరహా నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా కేంద్రం చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. సత్వర న్యాయం జరిగేలా తక్షణమే ఈ కేసులను త్వరితగతిన విచారణ చేపట్టేందుకు



ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇలాంటి కేసుల్లో 15 రోజుల్లోనే విచారణ ముగిసేలా చూడాలని ఆమె ప్రధానికి రాసిన లేఖలో అభ్యర్థించారు.



# ఇక తమిళ రాజకీయాల్లో స్టార్ హీరో విజయ్ దూకుడు!

### ◆పార్టీ జెండాను ఆవిష్కరించిన తమిళ్ స్టార్ హీరో విజయ్

చెన్నై : తమిళ్ స్టార్ హీరో విజయ్ ఇటీవలే రాజకీయ పార్టీ పెట్టిన సంగతి తెలిసిందే. 'తమిళ వెట్రి కజగం' అనే పేరుతో విజయ్ పార్టీని స్థాపించాడు. విజయ్ రాజకీయాల్లోకి వస్తాడనే వార్తలకు తన ఎంట్రీతో ముగింపు ఇచ్చాడు. అయితే విజయ్ పార్టీ పెట్టినా తమిళనాడులో జరిగే 2026 అసెంబ్లీ ఎన్నికల్లోనే పోటీ చేస్తానని, అంతకంటే ముందు జరిగే ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయనని స్పష్టం చేశాడు.

ప్రస్తుతం చేతిలో ఉన్న సినిమాలు పూర్తి చేసేసి వచ్చే సంవత్సరం నుంచి విజయ్ రాజకీయాలపై దృష్టి పెట్టనున్నాడు. తాజాగా విజయ్ నేడు తన పార్టీ జెండాని ఆవిష్కరించా రించాడు.

చెన్నైలో జరిగిన తన పార్టీ కార్యక్రమంలో విజయ్ పాల్గొని పార్టీ జెండాను ప్రకటించి, అక్కడే ఆవిష్కరించి దాని గురించి మాట్లాడాడు. విజయ్ తమిళ వెట్రి కజగం పార్టీ జెండా..

పైన కింద రెడ్ కలర్‌తో, మధ్యలో పసుపు కలర్‌తో ఉంది. మధ్యలో రెండు ఏనుగులు ఘీంకరిస్తుండగా వాటి మధ్యలో ఒక పువ్వు వికసించినట్టు, దాని చుట్టూ స్టార్స్ ఉన్నాయి. ప్రస్తుతం విజయ్ పార్టీ జెండా తమిళ మీడియాలో వైరల్ గా మారింది.

ఇప్పటికే పార్టీ ప్రకటించి, ఇప్పుడు జెండా ఆవిష్క రించడంతో త్వరలోనే తమిళ రాజకీయాల్లో విజయ్ దూకుడు ప్రదర్శిస్తాడని ఆయన అభిమానులు ఆశిస్తున్నారు. మరి విజయ్ 2026 తమిళనాడు ఎన్నికల్లో తన పార్టీ ద్వారా ఏ మాత్రం ప్రభావం చూపిస్తాడో వేచి చూడాలి.

## ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు

తిరువనంతపురం: ముంబై నుంచి బయల్దేరిన ఎయిర్ ఇండియా 657 విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో గురువారం ఉదయం 8 గంటలకు ఆ విమానం తిరువనంతపురం విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయింది.



విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించారు. విమానం తిరువనంతపురం విమానాశ్రయానికి చేరుకోగానే పైలట్ బాంబు బెదిరింపు గురించి తెలియజేసినట్లు ఆయా వర్గాలు తెలిపాయి. ఆ సమయంలో విమానంలో 135 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులంతా క్షేమంగానే ఉన్నారని చెప్పారు. విమానాశ్రయంలో కార్యకలాపాలు యధావిధిగా కొనసాగుతున్నాయని వెల్లడించారు.

# పశ్చిమాసియాలో సంక్షోభాలు ఆందోళనకరం



## చర్చలు, సంప్రదింపులతోనే శాంతి
### భారత్ ప్రధాని నరేంద్ర మోదీ

వార్సా: ఉక్రెయిన్‌తో పాటు పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభాలు తీవ్ర ఆందోళనకరమని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదన్న ఆయన.. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఈ ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు తాము మద్దతు తెలుపుతామన్నారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయిన తర్వాత మీడియాకు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.

"ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు మనందరికీ తీవ్ర ఆందోళనకరం. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకు పరిష్కారం దొరకదని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ఏ సంక్షోభంలోనైనా సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం యావత్ మానవాళికే అతిపెద్ద సవాల్. చర్చలు, దౌత్యంతోనే శాంతి, స్థిరత్వానికి మేం మద్దతిస్తాం. ఇందుకోసం మిత్రదేశాలతో కలిసి అన్నిరకాల మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**పోలండ్ ప్రధాని భేటీ..**

రెండు రోజుల పర్యటనలో భాగంగా పోలండ్ వెళ్లిన ప్రధాని మోదీ ఆ దేశ ప్రధాని డొనాల్డ్ టస్క్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించామని.. ఇరుదేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించు కున్నామన్నారు. రష్యా దండయాత్ర సమయంలో భారత విద్యార్థుల తరలింపునకు పోలండ్ ఎంతో సహకరించిందని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతకుముందు అక్కడి ప్రధానమంత్రి కార్యాలయం 'ఛాన్సలరీ'లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది.

"భారత్-పోలండ్ భాగస్వామ్యంలో సరికొత్త మైలురాయి. వార్సాలోని ఫెడరల్ ఛాన్సలరీలో భారత ప్రధానికి పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ఘనస్వాగతం పలికారు. 45 ఏళ్ల అనంతరం భారత ప్రధాని పోలండ్‌లో చేపట్టిన ఈ పర్యటన ఇరుదేశాల భాగస్వామ్యానికి సరికొత్త ఊపునిస్తుంది" అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ఈ విషయంపై పోలండ్ ప్రధాని టస్క్ స్పందిస్తూ.. "చివరకు, 45 ఏళ్ల అనంతరం.. భారత ప్రధానిని వార్సాలో చూడటం సంతోషంగా ఉంది" అని ఎక్స్‌లో పోస్టు చేశారు. భేటీలో భాగంగా పలు అంశాలపై ఇరువురు చర్చలు జరిపారు. ఆ తర్వాత పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ సెబాస్టియన్ డుడాతోనూ మోదీ భేటీ కానున్నారు.

**పోలండ్ విదేశాంగ మంత్రితో...**

ప్రధాని మోదీ పోలండ్ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్., ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి రాడోస్లావ్ సికోర్స్కితో భేటీ అయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభం, ఇండో- పసిఫిక్‌లో ద్వైపాక్షిక సహకారంపై చర్చించినట్లు ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.

## అమెరికా అధ్యక్ష ఎన్నికల పోరు నుంచి వైదొలగనున్న రాబర్ట్ కెన్నడీ జూనియర్

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల పోరు నుంచి స్వతంత్ర అభ్యర్థి రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్ వైదొలగనున్నారు. ఈవిషయాన్ని అమెరికా మీడియా సంస్థలు న్యూయార్క్ టైమ్స్, సీఎన్ఎన్ వెల్లడించాయి. ప్రస్తుతం కెన్నడీకి దేశవ్యాప్తంగా 8.7 శాతం ఓటర్ల మద్దతు ఉన్నట్లు ది హిల్ పత్రిక నిర్వహించిన సర్వే పేర్కొంది. ఆయన భవిష్యత్తులో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు మద్దతు ఇవ్వనున్నట్లు అంచనా వేస్తున్నారు.

ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ ట్రంప్-హారిస్ మధ్య తీవ్రమైన పోటీ ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా కెన్నడీ మద్దతు ఆయనకు లభించడంతో స్వింగ్ స్టేట్స్‌లో ఎన్నికల ఫలితాలను ఇది ప్రభావితం చేసే అవకాశం ఉంది.

అమెరికాలోని ప్రముఖ రాజకీయ కుటుంబ వారసుడిగా, లాయర్ జూనియర్ కెన్నడీ సుపరిచితం. ప్రజారోగ్యానికి సంబంధించిన కుట్ర కోణాలను కెన్నడీ ప్రమోట్ చేస్తారనే విమర్శలున్నాయి. ఆయన కూడా ట్రంప్, కమలాకు పోటీగా ఎన్నికల బరిలోకి దిగారు. కానీ, ప్రచారంలో అనుకున్నంత దూకుడు లేదు. ముఖ్యంగా ప్రధాన ఓటర్ల నుంచి స్పందన కరవైంది. ఈనేపథ్యంలో ఆయన శుక్రవారం అమెరికాలోని అరిజోనా నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని ఆయన ప్రచార బృందం వెల్లడించింది. అదే సమయంలో ఆయన తన ప్రచారాన్ని కూడా సస్పెండ్ చేయవచ్చని సీఎన్ఎన్ అంచనా వేసింది. మరోవైపు రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఇటీవల మాట్లాడుతూ కెన్నడీని పొగడ్తలతో ముంచెత్తారు. "అతడో బ్రిలియంట్. అతడితో నాకు చాలా రోజులుగా పరిచయం ఉంది. ఆయన వైదొలగుతున్నారనే విషయం నాకు తెలియదు. ఒకవేళ ఆయన ఆ దిశగా ఆలోచిస్తే.. స్వాగతిస్తాను" అని పేర్కొన్నారు.

## కెనడాలో నిలిచిన రైల్ నెట్‌వర్క్ కార్యకలాపాలు
### అమెరికా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం

కెనడా: కెనడాలోని రెండు కీలక రైల్ నెట్‌వర్క్ కార్యకలాపాలు నిలిచిపోయాయి. దీంతో ఉత్తర అమెరికా ఆర్థికవ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడనుంది. కెనడా నేషనల్, ది కెనడా పసిఫిక్ కన్సాస్ సిటీ సదరన్ సంస్థలకు చెందిన 9 వేల మంది ఉద్యోగులు గురువారం సమ్మెకు దిగడంతో ఈ పరిస్థితి నెలకొంది. అమెరికా-కెనడా మధ్య రైల్ మార్గంలో ఎగుమతి అయ్యే సరకుల్లో మూడోవంతు ఈ సంస్థలే తరలిస్తాయి. ఫలితంగా అమెరికాలోని వ్యవసాయ, ఆటోమొబైల్, గృహనిర్మాణ, ఇంధన పరిశ్రమలకు అవసరమైన ముడిసరకు సరఫరా చేయడంలో తీవ్ర అవరోధాలు ఏర్పడనున్నాయి.

అమెరికా-కెనడా పరస్పరం ఒకదానిపై మరొకటి ఆధారపడటంతో ఈ సమ్మె ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇంజిన్లు, ట్రాన్స్మిషన్లు, ఇతర పరికరాల సరఫరా తగ్గితే అమెరికాలోని ఆటోమొబైల్ పరిశ్రమలు కూడా తాత్కాలికంగా మూతపడే అవకాశం ఉంది. ముఖ్యంగా అమెరికా రైతులు ఎరువుల కొరతను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక కెనడా సరిహద్దుల్లో నిర్వహించే వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లకు క్లోరిన్ సరఫరా కూడా నిలిచిపోనుంది. రోడ్డు మార్గంలో ఈ సరకును రవాణ చేయడానికి తగినన్ని ట్రక్కులు అందుబాటులో లేవు.

అండర్సన్ ఎకనామిక్ గ్రూప్ అంచనాల ప్రకారం మూడు రోజుల్లో 300 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని అంచనా వేసింది. అదే వారంపాటు ఈ ఆందోళన కొనసాగితే బిలియన్ డాలర్లు ఆర్థికనష్టం వాటిల్లనుంది. ఈ సంస్థలు సమ్మెలోకి వెళ్లనున్న నేపథ్యంలో గత వారం నుంచే ప్రమాదకరమైన కెమికల్స్ సరఫరా ఆర్డర్లను తీసుకోవడం మానేసినట్లు తెలుస్తోంది. కెనడా నేషనల్ (సీఎన్), ది కెనడా పసిఫిక్ కన్సాస్ సిటీ సదరన్ (సీపీకేసీ) సంస్థలు ఏకకాలంలో సమ్మెకు దిగడం ఇదే తొలిసారి.

## గాజాలో కాల్పుల విరమణకు చర్యలు
### రంగంలోకి దిగిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్





గాజా: గాజాలో వీలైనంత వేగంగా కాల్పుల విరమణ జరిగేలా చర్యలు చేపట్టేందుకు ఏకంగా అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ రంగంలోకి దిగారు. మరోవైపు ఇజ్రాయెల్ ప్రధాని మాత్రం కొన్ని డిమాండ్ల విషయంలో వెనక్కి తగ్గేది లేదన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఫిలడెల్ఫీ కారిడార్ నుంచి సేనలను వాపస్ తీసుకొనే విషయంలో ఆయన ససేమిరా అంటున్నట్లు ప్రధాని కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే నెతన్యాహు ఫోన్‌కాల్‌లో అమెరికా అధ్యక్షుడికి పలు హామీలు ఇచ్చినట్లు వచ్చిన కథనాలను కూడా ఖండించాయి.

బైడెన్ బుధవారం ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహుకు ఫోన్ చేసి చర్చలు జరిపారు. ఇటీవల ఓ ఒప్పందం కుదురుతుందని అంతా భావించినా.. అది కొలిక్కి రాలేదు. తాజాగా బైడెన్ సంభాషణ వివరాలను శ్వేతసౌధం వెల్లడిస్తూ "వీలైనంత తొందరగా కాల్పుల విరమణ, బందీల విడుదల ఒప్పందానికి రావాలని నొక్కి చెప్పారు. దీంతోపాటు ఈజిప్టు రాజధాని కైరోలో జరగనున్న చర్చ మిగిలిన సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించుకోవాలి" అని కోరినట్లు శ్వేతసౌధం పేర్కొంది. ఈ ఫోన్కాల్ మధ్యలో అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ కూడా జాయిన్ అయినట్లు వెల్లడించింది.

ఇక తాజా సంక్షోభంలో ఇరాన్, హమాస్, హెజ్‌బొల్లా నుంచి ఇజ్రాయెల్‌కు రక్షణపరంగా అమెరికా చేస్తున్న సాయంపై కూడా ఇరువురు నేతలు మాట్లాడుకొన్నారు. మరోవైపు ఈ ఫోన్కాల్పై నెతన్యాహు కార్యాలయం నుంచి మాత్రం ఎటువంటి ప్రకటన రాలేదు.

మరోవైపు అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ గత వారం ఈ ప్రాంతంలో పర్యటించి హమాస్-ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కుదిర్చేందుకు చర్చలు జరిపారు. తమ ప్రతిపాదనలకు నెతన్యాహు మద్దతుగా నిలిచారని ఆయన సోమవారం ప్రకటించారు. మరోవైపు ఈ డీల్‌కు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న దేశాల ప్రతినిధులు మాత్రం నెతన్యాహు సరికొత్త డిమాండ్లను ఉపసంహరించుకొనే వరకు చర్చల వల్ల పెద్దగా ప్రయోజనం లేదని చెబుతున్నారు.

ఫిలడెల్ఫీ కారిడార్ గాజా- ఈజిప్ట్ సరిహద్దు మీదుగా వెళుతుంది. ఈ ప్రాంతం మీదుగా హమాస్ ఏళ్లతరబడి ఆయుధాలను స్మగ్లింగ్ చేసింది. దీనిని దృష్టిలో పెట్టుకొనే ఈ కారిడార్ నుంచి సైన్యాన్ని విరమించుకొనేందుకు నెతన్యాహు విముఖత వ్యక్తం చేస్తున్నారు.

## బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు షాక్..
### దౌత్య పాస్‌పోర్టును రద్దు చేసిన ఆ దేశ ప్రభుత్వం



ఢాకా: మాజీ ప్రధాని షేక్ హసీనాకు బంగ్లాదేశ్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఆమె దౌత్య పాస్‌పోర్టును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. హసీనా హయాంలో ఎంపీలకు జారీ చేసిన ఈ దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లా హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పాస్‌పోర్టు ఉన్నవారు కొన్ని నిర్దిష్ట దేశాలు వీసా లేకుండా ప్రయాణించే వీలు ఉంటుంది.

రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్ హసీనా పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. ఆగస్టు 5 నుంచి ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి యూనస్ సారథిగా నియమితులయ్యారు. ఈ ప్రభుత్వమే పాస్‌పోర్టులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దాంతో ఆమెకు దౌత్యపరంగా ఉన్న అన్ని వెసులుబాట్లు లేకుండా పోతాయి. ఆ పాస్‌పోర్టు వల్లే ఆమె బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు.

హసీనా పాలనపై తీవ్ర నిరసన వ్యక్తంచేసిన విద్యార్థి సంఘాలు ఆమె భారత్‌లో ఉండటాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఇదిలా ఉంటే.. హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) భారత ప్రభుత్వాన్ని డిమాండు చేసిన సంగతి తెలిసిందే. బంగ్లాలో చోటుచేసుకున్న హింసాకాండకు సంబంధించి హసీనాపై హత్య అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయి. ఈ విషయంలో విచారణ జరిపేందుకు హసీనాను తమ దేశానికి అప్పగించాలని తాజాగా బీఎన్పీ సెక్రటరీ జనరల్ మీర్జా ఫఖ్రుల్ ఇస్లామ్ అలంగీర్ డిమాండు చేశారు. "మన పొరుగుదేశం ఆమెకు ఆశ్రయం కల్పించడం విచారకరం. అక్కడ నుంచి ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారు. హసీనాను మీరు (భారత్‌ను ఉద్దేశిస్తూ) న్యాయబద్ధంగా బంగ్లాదేశకు అప్పగించాలి. పలు అభియోగాల్లో ఆమెను విచారించాలని మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆమెను విచారణ ఎదుర్కోనివ్వండి" అని అలంగీర్ పేర్కొన్నారు. రిజర్వేషన్ వ్యతిరేక నిరసనల్లో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ మరణాలకు హసీనా, ఆమె అనుచరులపై 30కి పైగా కేసులు నమోదు అయ్యాయి.